# Without Money Or Without Price
# రూకలు లేకుండా లేక వెల లేకుండా

ఈ ఉదయమున తిరిగి ఆలయమునొద్ద యుండుట, అది నిశ్చయముగా ఒక భాగ్యమైయున్నది. నేను కేవలము ఆశ్చర్యపోవుచున్నాను.. వెనుక కూర్చొండియున్నవారు అనేకమంది వినలేకపోవుచున్నారని సోదరుడు నెవిల్ చెప్పియున్నాడు. ఆవెనుక యున్నవారు, చక్కగా ఇప్పుడు వినగల్గు చున్నారా? బాగున్నదా? నేను–నేను చిన్నవాడను, కాబట్టి నేను ఎక్కువ శబ్దమును చేయవలసియున్నది, అట్లు ప్రజలు నేను ఈ చుట్టూ యున్నానని తెలుసుకొంటారు.

2. కాబట్టి, ఒకప్పుడు నేను పబ్లిక్ యుటిలిటీస్‌లో పనిచేయుచుండగా నాకు గుర్తుండియున్నది, నేను మెట్లమీదుగా పైకివస్తూయుండగా...నేను దానిలో ఇనుపనాడాలను కలిగియున్న అతిపెద్ద బూట్లను ఉన్నతముగా విద్యుచ్ఛక్తి ప్రవహించు పెద్ద మార్గములగుండానడుచుటకు, నేను వాటిని ధరించికొనేవాడను. మరియు నేను మెట్లపైకి వచ్చుచున్నాను. మరియు శ్రీమతి ఇహోల్ట్, స్విచ్‌బోర్డ్ దగ్గర యున్నది, ఆమె నాకు ఒక మిత్రురాలు. అక్కడయున్న శ్రీ గింతర్, బాగుగా ఆమెను గుర్తుపట్టగలడు. కాబట్టి ఎడిత్ అన్నాడు, నీవు నేను ఎన్నడైనా చూసిన అంత చిన్నవ్యక్తివై యుండి, నీవు గంభీరమైన శబ్దమును చేస్తున్నావు. ఈ పెద్ద మేకులతో త్రొక్కుకొంటూ, మెట్లపైకి వస్తున్నావు.

3. నేనన్నాను, "సరే, ఎడిత్, నేను ఎంతో చిన్నవాడను, నాచుట్టూ యున్నవారందరూ నేను అక్కడయున్నానని తెలుసుకొనుటకుగాను, నేను ఎంతో శబ్ధమును చేస్తాను.

4. సరే, నేను పిలుచుటకు లోనికి వెళ్ళాను. సోదరుడు నెవిల్ నాకు చెప్పియున్నాడు, అదేమనగా మా మంచిస్నేహితుడైన సోదరుడు రాయ్ రాబర్‌సన్, తన అనారోగ్యకారణమున ఈ ఉదయమున కూటమునకు రాలేకపోయాడని చెప్పియున్నాడు. అతడు... అతడు పండ్లవరుసలో ఒక

పన్ను వంకరగా వచ్చి యున్నది. దాని మూలముగా అతడు జబ్బుపడి జ్వర పీడితుడయ్యాడు. మరియు అతడు దానిని పీకించి వేయవలసియుండెను, అది సరైన మాట అని నేను అనుకొంటాను. మరియు సోదరుడు రాయ్, ఇక్కడయున్న మాకు ఒక తండ్రివంటివాడు, మరియు మేము ఆయనను ప్రేమిస్తాము. నేనన్నాను, “సోదరుడా రాయ్, కొన్ని నిమిషములలో నేను లోనికి, కూటమునకు వెళ్ళుచున్నాను”. మరియు నేనన్నాను, ఈ ఉదయమున సంఘమును నేను అడుగుతాను, మేమంతా నీ కొరకు ప్రార్ధన చేస్తాము”. మరియు రేపు పన్నును తీయించుకొనుటకు అతడు వెళ్ళినప్పుడు అది దానిని శ్రద్ధ వహిస్తుంది. పన్ను వంకరగా పెరిగియున్నది, లేక ఒకరీతిగా పన్ను తప్పుగా ఒకదానిమీదకు ఒకటి వచ్చియున్నది, మరియు వారు దానిని కత్తిరించి తొలగించవలసియున్నది.

5. మీరందరూ ఎరిగియున్నట్లుగా, సోదరుడు రాయ్ ఒక వయస్సులో అనుభవము కలిగిన వ్యక్తి, అతడు రెండవప్రపంచయుద్ధము నుండి వచ్చిన వాడు, అతడు ముక్కలుగా పేల్చిబడవలసియుండెను– అది దేవుని యొక్క మంచితనము కాకపోయినట్లైతే, అతడు జీవించియుండెడివాడు కాదు. ఒక దీర్ఘకాలముగా అతడు, మృతుల మధ్య బయట ఉంచబడెను. చేతులు మరియు కాళ్ళు పేల్చివేయబడి యుండెను, మరియు రెండు ముఖ్యమైన నరములు చచ్చుబడినవి. మరియు వైద్యుడు ఇలా అన్నాడు, “అతడు ఎన్నడైనా జీవిస్తే, అతడు ఒక్క అడుగుకూడా వేయలేడు”. దేవునికృపను బట్టి, అతడు ప్రతిరోజూ పనిచేయుచున్నాడు, పైకి ఎక్కుచున్నాడు మరియు సమస్తమూ చేయుచున్నాడు. దేవుడు అతని పట్ల ఎంతోమంచిగా యుండి యున్నాడు, కారణము అతడు ఒక మంచిమనిషియై యున్నాడు, మరియు మనము అతనిని ప్రేమిస్తాము. మరియు మనము– మనమే కాదు అందరము…

6. మనము యదార్ధముగా జీవించినట్లైతే, దాని భావము ఇబ్బంది లన్నింటినుండి మనము దూరముగా యున్నామనికాదు. నిజానికి ఇబ్బంది లన్నియూ మన మార్గమును నడిపిస్తాయి. “నీతిమంతునికి కలుగు ఆపదలు అనేకము, అయితే వాటన్నిటిలో నుండి దేవుడు అతనిని విడిపించును” అది మహిమకరమైన భాగము.

7. కాబట్టి ఈ ఉదయమున, సహోదరుడు రాయ్ కొరకు మనము ప్రత్యేక ప్రార్ధనను అడుగుదాము. ఇంకనూ, ఇక్కడయున్నవారు ఎవరైనా ప్రార్ధనలో జ్ఞాపకముచేసికొనబడవలెనని కోరుచున్నారా? వారు కేవలము వారి యొక్క చేతిని ఎత్తండి. మంచిది. అది చక్కగా ఉన్నది ఒక్క క్షణము మనందరము లేచి నిలబడదాము. మనము ప్రార్ధన చేయుచుండగా, మీరు కోరియున్నట్లైతే.

8. ప్రభువా ఈరోజు సబ్బాతు యొక్క ఆరంభంలో మేము వచ్చు చున్నాము. మరియు సూర్యుడు ఇప్పుడు దాని యొక్క పరుగును తీసుకొను చున్నాడు, ఈవైపు నుండి ఆవైపునకు ప్రపంచం మీదుగా ఎగిరి వెలుగును మరియు జీవమును తెచ్చుటకు,అది చేయుటకు నిర్దేశించబడినకార్యములను చేయుటకు పరుగెత్తుచున్నాడు. మరియు కూడిక యొక్క ఆరంభమునొద్ద... మేము నీ యొక్క సంఘములో ఒక భాగమైయున్నాము, అది స్వస్థతాకూటము లను జరిగించుటకు (శరీరము యొక్క భౌతిక స్వస్థత) అది ముందుకు పిలువబడియున్నది, మన ధన్యుడైన ప్రభువు యొక్క కోరికలను మరియు ఉద్దేశ్యములను నెరవేర్చుటకుగాను అది పిలువబడియున్నది. మరియు ఆయన పొందిన దెబ్బలచేత మనము స్వస్థతనొందాము. మరియు మన అతిక్రమముల నిమిత్తం ఆయన గాయపర్చబడెను. కూడిక యొక్క ప్రారంభంలో మేము అడుగుచున్నట్లుగా అది పాటలతో దాని రెక్కలను ఆడించుట మొదలుపెట్టగా, మా హృదయాలు పైకి లేపబడతాయి, ప్రభువా ఈ ఉదయమున మా ప్రియమైన ప్రశస్తసోదరుడు, నీ దీన సేవకుడైన రాయ్ రాబర్సన్‌ను మేము జ్ఞాపకం చేసుకొనుచున్నాము. యుద్ధభూమిలో నీవు ఆయన యొక్క ప్రాణమును కాపాడియున్నావని మాకు తెలుసు, నీవు ఆయనకు ఎంతో మంచిగా ఉండి యున్నావు. మరియు ఈ ఉదయమున ఆయన బాధింపబడుచు సంఘమునకు రాలేని స్థితిలో ఉన్నాడు.

9. మరియు, ప్రభువా, వారు జాన్‌మార్క్ యొక్క గృహములో ప్రార్ధన చేయుచుండగా, అక్కడ చెరశాల గదిలోనికి ప్రభువు యొక్క దూత వచ్చి యున్నాడు, పేతురు అక్కడ బంధకములలో యున్నాడు, పేతురు అక్కడ బంధకములతో యున్నాడు, అక్కడ మర్మయుక్తముగా చెరశాల తలుపులు తెరవబడియున్నాయి, మరియు అతడు బయటకు నడిపించబడ్డాడు.

10. ఓ దేవా, నీవింకను దేవుడవై యున్నావు. ఆ దూతలు ఈ ఉదయమున నీ ఆజ్ఞ చొప్పున నిలబడియున్నారు. ప్రభువా ఈ ఉదయమున ప్రభువు యొక్క గృహములో మేము ప్రార్ధన చేయుచుండగా, ప్రభువు యొక్క దూతలు సహోదరుడు రాబర్సన్ గృహము నొద్దకు వెళ్ళునుగాక. మరియు దేవుని యొక్క దూతలు ఆయనను విడిపించి, ఆయనను స్వస్థపరచి దేవుని గృహములో ఆయన స్థానమును మరల తిరిగి తీసుకొనునట్లు చేయునుగాక.

11. ఇబ్బంది ద్వారా రోగులుగా ఉన్న ఇతరులు ఇక్కడకు వచ్చారు. మరియు మేము ఒక వృద్ధ స్త్రీని చూచియున్నాము, ఆమె తన కుర్చీలో కూర్చొనుచుండగా, ఒక చిన్న బిడ్డవలె తన పాదములను మోపి తన చేతులను పైకెత్తియున్నది. ఆమె స్వస్థతనొందుటకుగాను దేవుని యొక్క గృహములోనికి వచ్చియున్నది. ప్రభువా ఆమె తిరిగి బయటకు తన యవ్వనస్థితిలో ఉన్న యవ్వనస్థురాలు వలె చిగుర్చి నడుచుకుంటూ బయటకు వెళ్ళుటకు సహాయము చేయుము.

12. మరియు చేతులు ఎత్తిన అనేకమంది, అది వ్రాయబడి యున్నట్లుగా, అది ముందే ఉదహరించినట్లుగా, “నీతిమంతునికి కలుగు శోధనలు అనేకము. అయితే వాటన్నిటిలో నుండి దేవుడు అతనిని విడిపించును”. మమ్ములను రోగమునుండి బాధనుండి విడుదలచేయు విశ్వాసములోనికి విశ్వాసపు హస్తములోనికి ఈరోజు మేము ఎగిరిపోవు దుము గాక. కూటం ముగించబడినపుడు మా మధ్య ఒక్క బలహీనుడు కూడా ఉండకుండును గాక.

13. ప్రభువా, ప్రతీ అవిశ్వాసి ఒక విశ్వాసిగా మారునట్లు సహాయం చేయుము. మరియు మేము వాక్యమును ధ్యానించుచుండగా, పరిశుద్ధాత్ముడు మా హృదయములలోనికి దానిని తీసుకుని అక్కడ ఉంచి, మరియు అది వాక్యము యొక్క ఫలముగా మారు వరకు దానికి నీరు కట్టునుగాక. మా తలలు వంచి యేసునామములో అడుగుచుండగా ప్రభువా దీనిని మా కొరకు చేయుము. ఆమెన్.

మీరు కూర్చొనవచ్చును.

14. ఈ ఉదయమున ఈ పరిచర్య యొక్క వర్తమానములోనికి మనం ప్రవేశించక ముందు, కొంచెం దగ్గరగా మీ మనస్సులలో దీనిని భరించాలని నేను కోరుచున్నాను. మీలో ఎవరైనా అక్కడ శెలవులను కలిగినవారున్నారా, మరియు ఓహియోలోని మిడిల్‌టౌన్‌లో సోమవారం నుండి ప్రారంభమై ఒక వారంపాటు అవి కాంప్ గ్రౌండ్స్‌లో కూటములు జరుగుతాయి, మీరు ఈ కూటములలో ఒకదానికైనా హాజరవ్వాలని నేను కోరుచున్నాను.

15. జెనే ఆ క్యాంప్‌గ్రౌండ్స్ యొక్క పేరు నీకు సరిగ్గా తెలియునా? ("అది మిడిల్ టౌన్ నుండి 12 మైళ్ళ దూరములో ఉన్నది" అని సహోదరుడు జెనే చెప్పుచున్నాడు- సంపాదకుడు). సులివాన్ సోదరుడా, మిడిల్ టౌన్ ఇక్కడ ఉన్న జఫర్‌సన్‌విల్ వలె అది ఒక పట్టణమని నేననుకుంటాను. అది బాస్కెట్‌బాల్ ఆటాడు కేంద్రమై యున్నది, సోదరుడు సులివాన్ అక్కడ సంఘకాపరిగా యున్నాడు. సంపూర్ణ సువార్త సంఘములలో ఎవరైనను ఆ క్యాంప్ గ్రౌండ్స్ ఎక్కడున్నదో వారు చెప్పగలరు, 60కి పైగా సంపూర్ణ సువార్త సంఘములు ఈ కూటమునకు సహకరించుచున్నారు.

16. అక్కడ ఆ క్యాంప్ గ్రౌండ్‌లో ఎన్నో కుటీరములు ఉన్నవని, వాటి ద్వారా అనేకమంది ప్రజలుపట్ల శ్రద్ధవహించవచ్చునని వారు నాకు చెప్పారు. మరియు కూటములు సోమవారం నుండి శనివారం వరకు 6 దినములు జరుగుతాయి. అయితే ఆదివారమున కూటము ఉండదు. ఎందువలన అనగా ఇతర సంఘములు వారి వారి క్రమమైన ఆరాధనలను కలిగియుంటారు, బహుశా స్వస్థతా కూటములు ఉంటాయి లేక ప్రతీ రాత్రి రోగులకొరకు ప్రార్థన చేయుట ఉంటుంది. మరియు ప్రతి ఒక్కరు ఆహ్వానించబడి యున్నారు. అది ఆగష్టు 10 తారీఖున ప్రారంభమై 15వ తారీఖు వరకు, సోమవారం నుండి శనివారం వరకు కూటములు ఉంటాయి. మరియు మీరు శెలవులను కల్గియున్నట్లైతే, మరియు మీకు శెలవులు వస్తున్నట్లైతే, మంచిది, మీరు ఆమార్గంలో వాటిని గడుపగోరినట్లైతే నిశ్చయంగా మిమ్ములను కలిగియుండుటకు సంతోషిస్తాము.

17. క్రైస్తవ బాప్తీస్మం పొందని వారందర్నీ, నేనింకా వారిని ప్రోత్సాహ పర్చునది ఏమనగా మీరు ఈ ఉదయమున ఇక్కడే ఉండి దాన్ని తిరిగి ఆలోచించండి. మరియు దాదాపుగా 45 నిముషములలో అని నేనను కుంటాను, ఇప్పుడు ప్రారంభం కాబోయే బాప్తీస్మముపు కూటమునకు మీరు సిద్ధంకండి. అది సంఘమునొద్ద ఉంటుంది.

18. రక్షణ కొరకు అది అవసరమైనదని మేము తెలుసుకొనగలిగిన వారమై, క్రైస్తవులు క్రైస్తవ బాప్తీస్మమును పొందవలెనని మొగ్గుచూపుచూ వారిని ప్రోత్సహించుచున్నాము. కారణము ఆయన తన సంఘమునకు ఇచ్చిన చివరి ఆజ్ఞలో, ఆయన చివరి ఆజ్ఞలో అది వ్రాయబడినది. లేక చివరిగా ఆయన సంఘమునకు ఆజ్ఞాపించినదేమనగా, "ఆయన ఇలా అన్నాడు, "మీరు సర్వ సృష్టికి వెళ్ళి సమస్త జనులకు నా సువార్తను ప్రకటించుడి. నమ్మి బాప్తీస్మం పొందువాడు రక్షింపబడును". కాబట్టి మనము ముంచబడుట ద్వారా బాప్తీస్మం పొందడం అవసరమై యున్నది.

19. యేసుక్రీస్తు దేవుని యొక్క కుమారుడని వారి హృదయములలో ఒప్పించబడిన ఏ ఒక్కరికైనా ఈ సేవను చేయుటలో మేము సంతోషిస్తాము, ఆయన పాపులను రక్షించుటకు చనిపోయాడనీ, ఆయన నిన్ను రక్షించుటకే చనిపోయాడని, పాపక్షమాపణ కొరకు ఆ నామములోనికి బాప్తీస్మం పొందుటకు మీరు రావలెననియు, మీ పాపములు క్షమించబడినవి అని నమ్ముచూ, నీవు ప్రభువైన యేసుక్రీస్తు యొక్క శిష్యునిగా మారియున్నా వనియు, ఇప్పుడు నీ స్థానమును తీసుకుంటావనియు మనము లోకమునకు చెప్పుచున్నాము.

20. మీరు వెళ్ళుటకు ఆ ఆలయము లేని యెడల మాతో మీరు సహవాసము చేయుటకు మేము సంతోషిస్తాము. ఇక్కడ మాకు సభ్యత్వం లేదు. ప్రతీ సంఘశాఖకు, క్రీస్తు శరీరమంతటికి ఇది ఒక తెరువబడిన ఆలయమై యున్నది. మేము ఒక అంతఃగత సంఘము (మేము ఏ శాఖకు చెందని ఒక స్వతంత్ర సంఘము, తె॥త॥దారుడు), మరియు వారు ఎవరై నప్పటికి, ఏ రంగుయైనప్పటికి, ఏ తెగయై యున్నప్పటికి లేక ఏ ఆచారమై యున్నప్పటికీ, మేము ప్రజలందరి కొరకు తలుపులు తెరుస్తాము. ప్రతి

ఒక్కరికీ స్వాగతము. "ఇచ్ఛయించు వానిని రానిమ్ము" మీకు ఏ ఇతర ఆలయము లేనియెడల మీరు వచ్చి మాతో సహవాసము చేయుటను మేము సంతోషిస్తాము. నీకు అవసరమైనదంతయు అదియే, కేవలం ఉన్నపాటునే మీరు రండి తెరువబడిన హృదయముతో రండి, చక్రమును మీ భుజములను ఆనించండి, మరియు దేవుని యొక్క రాజ్యం కొరకు మేము ముందుకు నెట్టుచుండగా మాకు సహాయపడండి. కారణము ఆ ఘడియ ఎంతో సమీపంగా ఉన్నది, బైబిల్‌లో వ్రాయబడిన సంగతులన్నియు తప్పక నెరవేర్చబడ తాయని మేము నమ్ముతాము.

21. సందేహం లేదు, మొన్నటి దినమున ఐక్యరాజ్యసమితిలో, ఒక కెనడా వార్తాపత్రిక ద్వారా, నా స్నేహితుని ద్వారా నాకు ఉదహరించబడి నట్లుగా, కృశ్చేవ్ యొక్క ప్రకటనను మీలో అనేకమంది చదివియున్నారు. అతడన్నాడు, "ఒక దేవుడు అక్కడున్నట్లైతే ఆయన ప్రారంభంలో చేసినట్లుగానే పెట్టుబడుదారులైన మిమ్ములను తుడిచివేసి తన ఆలయమును మరల శుద్ధి చేయును. కాబట్టి దానిని మీరిప్పుడు వరుసల మధ్య చదవండి. "ఆయన తన ఆలయమును మరల కడిగివేయుటకు సిద్ధంగా ఉన్నాడు. ఒక క్రూరమైన కమ్యూనిష్టు అలాటి సంగతి చెప్పుటయా? అతడు దేనినో ఆలోచించి యున్నాడు. అది నిజము. ఆదియందు పెట్టుబడిదారులే ఇబ్బందికి కారణమై యున్నారు. మనము పెట్టుబడిదారులము.

22. మన ప్రియుడైన సంఘకాపరి సహోదరుడు నెవిల్ ఆయన టెలివిజన్ ప్రసారములో ఒక విషయమును ఎత్తిచూపుటను నేను విని యున్నాను...లేక రేడియోప్రసారంలో, మొన్నటి దినమున, అది పదే పదే నా మనస్సులో తిరుగులాడినది. నేను దాన్ని మర్చిపోజాలను. గతరాత్రి దాన్ని గూర్చి నేను నా స్నేహితుడైన ఒకరితో నేను ఉదహరించియున్నాను. మరియు అది ఇదే, అక్కడ....పరిశుద్ధాత్ముడు భూమ్మీదనుండి తీసివేయబడిన తర్వాత, బేధమేమియు తెలియకుండా, ఆ నామకార్ధసంఘము అలాగే ముందుకు వెళ్ళిపోవును, నీవు ఎన్నడైనా వినియున్నావా...మీలో ఎంతమంది దానిని విన్నారు? (సంఘము "ఆమెన్" చెప్పినది- సంపా). అది వింతగా లేదా? వారికి పరిశుద్ధాత్ముడు తెలియదు. కాబట్టి అది ఎప్పుడు వెళ్ళిపోయిన

దో వారెరుగరు మరియు వారు తిన్నగా ఆలాగునే ముందుకు వెళతారు, ఆ చివరి వ్యక్తి క్రీస్తు శరీరములోనికి ముద్రించబడినపుడు వారింకను ముందుకు వెళుతూ ప్రజలు మారుమనస్సుపొందునట్లు ప్రయత్నిస్తారు. ఏలయనగా అది ఏమైయున్నదో వారికి తెలియదు. వారు ఉండియున్న రీతిగానే వారి యొక్క నామకార్థపు మతములలో వారు ముందుకు కొనసాగుతారు. ఇప్పుడు, అది నాలో నాటుకున్నంతగా మీలో నాటకొనకపోవచ్చు. అయితే అది నిజముగా ఒక వింతగా ఉన్న వ్యాఖ్యానం. మతసంబంధమైన విధులలో వారు దానినుండి దూరముగా వెళ్ళిపోయారు, చివరకు పరిశుద్ధాత్మను తప్పి పోవునంత వరకు వారు వెళ్ళిపోయారు. ఏలయనగా ఆరంభము నుండియే అది ఏమిటో వారికి తెలియదు.

23. దేవా మాపై కనికరము చూపుము. సోదరుడా ఈ జీవితములో నేనెలా జీవించగోరుచున్నానంటే, నా ఆశ ఏమనగా కనీసం కొంచెం కూడా ఆయనను దుఃఖపరచకుండా ఉండుటయే, అది నా హృదయమై యున్నదని నేనెరుగుదును. ఆయన్ను దుఃఖపర్చేది ఏదో ఒకదానిని నేను తప్పక చేయవచ్చు, అయితే ఒక్క క్షణంలోనే దానిని నేను గుర్తుపట్టగలను.

24. ఆయన లేనపుడు మనం ఒంటరిగా ఉందాం, ఆయన ఇక్కడ లేనప్పుడు నేనిక్కడ ఉండుట నాకిష్టంలేదు. అప్పటికి నేను వెళ్ళిపోగోరు చున్నాను, అవునండి, కారణము కరుణాపీఠం మీద అక్కడ రక్తం లేదు. అది చీకటిగా, నల్లగా పొగతో ఉంటుంది. ఆ పవిత్రస్థలంలో అక్కడ ఆ సమయంలో నీ కేసును వాదించుటకు ఏ న్యాయవాదియు ఉండదు. లేఖనము దానిని మీకు చెప్పుచున్నదని మీకు తెలుసా? ఆ పవిత్ర స్థలం పొగతో నిండియున్నది. కరుణాపీఠం మీద అక్కడ రక్తంలేదు, అప్పుడు అది తీర్పుయై యున్నది.

25. ఈ తొలకరిలో ఏదో సమయంలో కొన్ని రాత్రులు ఉజ్జీవమును ప్రభువు మనకు ఇచ్చినట్లైతే బాగుంటుంది. నేను నా మనస్సులో ఉద్దేశించి యున్నాను, నేను ప్రకటనగ్రంథమును ఒక పఠనము కొరకు తీసుకొనగోరు చున్నాను. తిన్నగా క్రిందకు ఆ ప్రకటన గ్రంథములోనికి ముందుకు వెళదాము.

26. ఇప్పుడు ఈ దినమున ప్రార్థించబడుట కొరకు అనేకమంది వచ్చియున్నారు. మరియు ఈ కార్యలయము ఈరోజు లేక ఈ వారమంతయు మూసివేయబడియున్నది. మరియు కొందరు ప్రజలు లోనికి వచ్చియున్నారు, అక్కడవారికి ప్రార్థించబడుటకు బయట అవకాశం దొరకలేదు, కారణము ప్రార్థనాకార్డులను ఇచ్చు కుర్రవాళ్ళు 1,2 దినముల విశ్రాంతి కొరకు వెళ్ళిపోయారు. వారు చేయవలసిన పని ఎంతో ఉన్నది, వారి సొంతపని, ఆలయం పని, నా ఫోన్ కాల్స్ సమస్తము వారు చేయవలసి యున్నది. అది వెంటనే నిన్ను నీ నరముల ఉద్రిక్తతలోనికి తీసుకునివెళుతుంది. కాబట్టి అది ఆ కారణమును బట్టియే. అప్పుడప్పుడు నేను ఎక్కడికో బయటకు వెళ్ళి ఏదో ఒక వేరైన పనిని చేయాలి, మరియు వారును దానిని చేయుచున్నారు. కాబట్టి వారు నన్ను పిలిచియున్నారు. నేనన్నాను, “అది బాగుగానే ఉంటుందని నేను తలంచాను” మరియు కొన్ని క్షణములలలో రోగులకొరకు ప్రార్ధన చేయబోవుచున్నాము.

27. దేవుని వాక్యంలో నుండి కొంతభాగం చదవాలని తలంచాను. ఇప్పుడు మీ బైబిళ్ళు ఉన్నట్లైతే మనం యెషయా గ్రంధమువైపు తిరుగుదాము. మీ బైబిల్‌ను తీసుకుని దాన్ని చదవాలని నేను కోరుచున్నాను. నేను చదువుతాను... 1 లేక 2 వచనాల కంటే ఎక్కువగా మనం చదువుటలేదు. అయినను అది దేవుని యొక్క నిత్యమైన, అమర్త్యమైన వాక్యమై యున్నది. అది ఎన్నడూ గతించదు. యెషయా గ్రంధము 55వ అధ్యాయం, అంతా “నిత్యమైన రక్షణ.

“దప్పిగొనిన వారలారా, నీళ్ళ యొద్దకు రండి

రూకలులేని వారలారా, మీరు వచ్చి కొని భోజనము చేయుడి.

ఆహారము కాని దాని కొరకు మీరేల రూకలిచ్చెదరు?

సంతుష్టి కలుగజేయని దానికొరకు మీ కష్టార్జితమును ఎందుకు వ్యయపరచెదరు?.

నా మాట జాగ్రత్తగా ఆలకించి మంచి పదార్థము భుజించుడి.

మీ ప్రాణము సారమైన దానియందు సుఖింపనియ్యుడి.

చెవియొగ్గి నా యొద్దకు రండి.

మీరు వినిన యెడల **మీరు** బ్రతుకుదురు

నేను మీతో నిత్య నిబంధన చేసెదను

దావీదునకు చూపిన శాశ్వతకృపను మీకు చూపుదును.

28. కొన్ని క్షణములపాటు ఈ అంశం మీద నేను మాట్లాడగోరు చున్నాను. **"రూకలు లేకుండా లేక వెల లేకుండా".**

29. మన దినమున అనేకమైన ఉల్లాసపర్చు కార్యములు ఉన్నవి. "సంతోషములు" అని పిలువబడు లాలన చేయునవి ప్రజలకున్నవి, మరియు అది ప్రజలందరికి అన్ని యుగములవారికై యున్నవి.

30. యవ్వనస్థులను సంతోషరుచుటకు ఆ లాలన చేయు కార్యములు ఉన్నవి, అవే అధునాతన నృత్యములు, రాక్ అండ్ రోల్ పార్టీలు, మరియు దానితో వెళ్ళు సంగీతములను వారు కలిగియున్నారు. అదంతయు వారు ఉల్లాసముగా గడుపుటకొరకు లాలన చేయుటకొరకై యున్నది.

31. ఒక గృహంలోని పిల్లవాడు ఎంతచక్కగా పెంచబడినను నాకు లెక్కకాదు, అతడు ఎంత చక్కగా మంచి చేయుటకు నేర్పబడినను ఆ పిల్లవాడు క్రొత్తజన్మ యొక్క అనుభవమును లెక్కించక పోయినట్లైతే, ఎంతో వేగముగా అతడు వినిన వెంటనే రాక్ అండ్ రోల్ సంగీతము అతన్ని పట్టుకుంటుంది, ఏలయనగా అతనిలో స్వాభావికముగా, ఒక శరీరసంబంధమైన ఆత్మ జన్మించి అతనిలో యున్నది, మరియు దయ్యము యొక్క శక్తి ఈ దినమున ఎంతగొప్పగా ఉన్నదంటే చివరకు అది ఆ చిన్న బిడ్డ యొక్క ఆత్మను పట్టుకుంటుంది.

32. అలాగైతే క్రొత్తజన్మను తిరస్కరించిన పెద్దవారికి అది ఎంతో ఎక్కువగా పట్టుకుంటుంది. కారణము కేవలము నీ జీవితము మార్పు చెందియున్నది. నీవు క్రొత్తగా మార్పుచెంది దేవుని రాజ్యములోనికి నీవు పుట్టియున్నావు, అయితే నీవు ఎంత భక్తిగా ఉన్నప్పటికీ అది నీలోపల మార్పు చెందనంత వరకు, నీ సహజ స్వభావము ఇంకను లోకకార్యములపై

ఉంటుంది. నీవు భక్తిగా ఉంటావు మరియు ఆరాధన చేస్తావు అయితే అది ఇంకను నిన్ను ఆకర్షించు ఒకవిధమైన శక్తిగా అది ఉంటుంది. కారణ మేమనగా ఈ ప్రాచీన పురుషుని యొక్క పాపము మరియు అతని యొక్క కోర్కెలు నీలో ఇంకను చనిపోయి ఉండలేదు.

33. అయితే ఒక్కసారి నీ హృదయసింహాసనమును క్రీస్తు తీసుకోగానే, ఆ కార్యములు ఇక నిన్ను బాధించవు. అది ఎంతగానో ఉన్నతముగా ఉన్నది.

34. ఆ మనిషి యొక్క పేరును నేను చెప్పలేను కారణం నేనతని పేరును ఇప్పుడు ఆలోచించలేకపోవుచున్నాను. అయితే మీలో అనేకమందికి అతను తెలియును. అక్కడ ఒక ద్వీపము ఉన్నదని మరియు స్త్రీలు బయటకు వచ్చి పాడుచుండగా అది వారిపై దాడి చేయబడి పురుషులు ఆ లోనికి వెళ్ళేవారు, మరియు వారి పాటలు వారికి ఎంతగా ఆశ చూపేవంటే ఓడలు మీదుగా ప్రయాణం చేస్తూ ఆటు దాటి వెళ్ళు ఓడ నావికులందరూ ఆ ద్వీపంలోనికి వచ్చేవారు, మరియు అప్పుడు అక్కడ ఉన్న దాడి చేయు సైనికులు కావలి లేకుండానే ఆ నావికులను పట్టుకుని వారిని చంపేసేవారు. మరియు ఒక నిర్ణీతమైన ఒక గొప్పమనిషి అటు దాటి వెళ్ళగోరియున్నాడు. మరియు అతడు అతని నావికులందర్ని ఆ తెరచాప కొయ్యకు కట్టివేసి వారు అరవకుండా నోళ్ళలో గుడ్డలు కుక్కి వారు వినకుండా చెవులలో దూది పెట్టాడు. అలా వారు ఏమియు వినలేరు. మరియు వారు దాన్ని వినకుండా ఓడ ప్రయాణాన్ని కొనసాగించారు. ఆ స్త్రీలు బయటకు వచ్చి నాట్యమాడుచూ, కేకలు వేయుచూ, పాటలుపాడుచూ ఉండిరి. మరియు. ఓ, అది ఎంతగొప్పగా ఉందంటే చివరకి అతడు “లోనికి తిరగండి! లోనికి తిరగండి!” అని కేకలు వేయుచు తన చేతిని చూపిస్తూ కేకలు వేసెను. అయితే వారతని మాటను వినలేకపోయారు. కారణం ఎందుకంటే వారి చెవులలో దూది ఉన్నది.

35. అటు తర్వాత వారు ఒక నిర్ణీతమైన స్థలములో ఓడను ఆపారు. అక్కడ వారి ముసుగులను తీసి వారి చేతి కట్లను విప్పి, వారి చెవులలో ఉన్న దూదిని తీసివేశారు. అక్కడ, వీధులలో నడుస్తూయుండగా, ఆ సంగీత విద్వాంసుని యొక్క సంగీతము ఇదివరకు అక్కడ ఉన్న దానికంటే ఎంతో

అత్యున్నతముగా ఉండెను, మరల అతడు దాన్ని దాటిపోవుచుండగా వారన్నారు, “ఓ, గొప్ప తిరుగులాడువాడా, మేము మరల నిన్ను ఆ ఓడ కొయ్యకు కట్టవచ్చునా?”.

36. అతడన్నాడు, “వద్దు నన్ను స్వేచ్ఛగా ఉండనివ్వండి. నేను ఎంతో గొప్ప మాధుర్యమైన దానిని విన్నాను. చివరకు అది నన్నెన్నడు కలత చెందినివ్వదు”.

37. ఆ విధానములోనే ఒక తిరిగిజన్మించిన క్రైస్తవుడు ఉన్నాడు, రాక్ అండ్ రోల్ కంటే మరియు ఈ లోకములోని విలాసముల కంటే ఎంతో ఉన్నతమైన ఒక దానిని మీరు కనుగొనియున్నారు. వారు పరిశుద్ధాత్మ ద్వారా ఆహ్లాదమును పొందుచున్నారు. అది ఎంత గొప్పగా యున్నదంటే, చివరకు దానికి లోకము మృతమై యున్నది.

38. నీవు తక్కువ ఖరీదు విలాసములకు వెళ్ళినపుడు, నీవు తప్పక ఎక్కువ మొత్తంలో డబ్బును అక్కడకు తీసుకొని వెళ్ళాలని నీవు తప్పక గుర్తుంచుకోవాలి. తన బాల్యస్నేహితురాలను ఈ పార్టీలకు మరియు ఈ డాన్స్‌లకు తీసుకొను వెళ్ళు ఒక యవ్వనస్థుడు, తన యొక్క వారపు రాబడిలో ఒక గొప్ప మొత్తమును దానికి చెల్లించబోవుచున్నాడు. మరియు ఈ వృద్ధ ప్రజలు ఆనందమును కనుగొనుట కొరకు బీరుషాపులకు వెళ్ళి, త్రాగి ఆ వారము యొక్క దుఃఖములను వారు త్రాగివేయుచున్నారు. వారు పెద్ద మొత్తములో డబ్బును అక్కడ చెల్లించబోవుచున్నారు. వారు దానినుండి దేన్ని పొందుచున్నారు. గుండెపోటులు తప్ప దేనిని పొందుటలేదు.

39. మరియు గుర్తుంచుకో ఒకానొక దినమున నీవు తప్పక దేవునితో పరిష్కరించుకొనవలసియున్నది, “పాపము యొక్క జీతము మరణము” దాని ద్వారా ఈ భూమిమీద నీవు ఏమియు సంపాదించలేవు. అది ఒక తప్పుడు భ్రాంతియైయున్నది. త్రాగుడు కేవలం విచారాన్ని నీకు జతచేస్తుంది. పాపము మరణం మీద మరణమును మాత్రమే నీకు కలుపుతుంది. నీ యొక్క చివరి చెక్కు దేవుని నుండి ఎడబాటుయై యున్నది, శాశ్వతముగా అగ్నిగుండములోనికై యున్నది. నీవు నష్టమును తప్ప ఏ లాభమును ఆర్జించ లేవు.

40. అప్పుడు దేవుడు వచ్చి ఈ ప్రశ్నను అడుగుచున్నాడు. నిన్ను సంతోషపరచని వాటి కొరకు నీ డబ్బును ఎందుకు ఖర్చుపెడతావు. నీవు ఎందుకు ఆ పనిని చేస్తావు?.

41. మనుష్యులు దాన్ని చేయుటకు కారణం ఏమిటి? వారికి కలిగి యున్నదంతయూ ఖర్చుపెడతారు. వారు సంపాదించగలిగినదంతయు, మద్యపానమును కొనుటకు, మరికొందరు స్త్రీలతో పరుగెత్తుటకు, లేక ఏదో లోకసంబంధమైన శరీర కోర్కెల కొరకు ఖర్చుపెడతారు.

42. అయితే బైబిల్‌లో మనకు చెప్పబడియున్నది. మనము దేవుని యొద్దకు రావల్సినదిగా "నిత్యమైన సంతోషమును మరియు నిత్యజీవమును వెలలేకుండా కొనుటకు" మనము ఆజ్ఞాపించబడుచున్నాము.

43. ఆ కార్యములు నిన్ను సంతోషరచలేవు, మరియు వాటి యొక్క అంతము నిత్యమైన మరణమైయున్నది. అది నీ యొక్క డబ్బునంతా ఏకముగా పోగుచేయుటకు అది వెలకడుతుంది. ఒక పెద్దవ్యక్తిగా లేక అనుభవించు వానిగా, లేక ఒక తమాషా కుర్రవానిగా లేక అది నీవేదై యున్నప్పటికి, లేక ఒక ప్రఖ్యాతిగాంచిన బాలికగా లేక అది ఏమైయున్నప్పటికి అది నీకు వెల కడుతుంది, దాన్ని చేయుటకు నీవు సంపాదించినదంతయూ ఏకముగా కూడి దానికి ధర కడుతుంది. చాలా అత్యున్నతమైన రీతిలో వస్త్రములను ధరించడం, మరియు లోకము చేయునట్లు కార్యములు చేయుట, అది కేవలం నిత్యమైన నాశనమును కొనుకొనుటకు ఒక చెక్కుయై యున్నది.

44. అప్పుడు దేవుడు చెప్పియున్నాడు, "ఎందుచేత, తీర్పుదినమున దాన్ని మనం ఎందుకు చేశామని ప్రశ్నించబడుచున్నాము?. మన జవాబు ఏమై యున్నది?. ఒక క్రైస్తవరాజ్యం అని చెప్పుకొను అధునాతన అమెరికా యొక్క జవాబు ఏమైయుండబోవుచున్నది? 1 సంవత్సరం యొక్క కాలములో ఆహారము కంటే ఎక్కువ డబ్బు అక్కడ విస్కీ కొరకు ఖర్చుపెట్టబడుచున్నది. "ఈలాటి కార్యముల కొరకు ఎందుకు మీ డబ్బును ఖర్చుపెడతారు. అయినను గవర్నమెంటువారు బహుశా నీవు పన్నుకట్టిన 5 డాలర్ల విలువైన సొమ్మును ఏదో ఒక ధార్మికసంస్థకు లేక ఎవరో కొందరు మిషనరీలను విదేశాలకు పంపుటకు వారు నీ నుండి పన్నులను పొందుటకుగాను, వారు దాన్ని సరిగ్గా ఖర్చుపెట్టనట్టైతే వారు నిన్ను ప్రాయశ్చిత్తం చేస్తారు.

"నీవు దానిని ఎందుకు చేశావు" అని ఒక దినమున మనం అడగబడతాము.

45. మనమొక క్రైస్తవదేశమై యున్నాము. వారి యొక్క స్నేహమును కొనుటకుగాను వారికి కోట్లాది రూపాయలను మనం పంపుచున్నాము. ఇప్పుడు వారు దానిని క్రిందకు త్రోసివేయుచున్నారు. కృశ్చేవ్ చెప్పుటలో ఆశ్చర్యం లేదు. "అక్కడకు దేవుడున్నట్లైతే తన యొక్క రాజభవనమును ఆయన మరొకసారి ఊడ్చివేస్తాడు. అన్యులు మన మీదకు అవమానమును తెచ్చుటకు అలాటి ప్రకటనలను చేయుచున్నారు. అది ఎలాటి ఒక హాస్యాస్పదమైన విషయం! మరియు మనము మనలను క్రైస్తవులమని పిలుచుకును చున్నాము.

46. దేవుడన్నాడు, "వచ్చి రూకలు లేకుండా వెలలేకుండా నిత్యజీవము ను కొనండి". జీవము శాశ్వతంగా జీవించే జీవము, మనము మన వీపులను దాని మీదికి తిప్పి ఆయన ముఖము మీదే నవ్వుచున్నాము. ఆ దినమున మనము ఏమి చేయబోవుచున్నాము? ఏమి సంభవించబోవుచున్నది.

47. మనము చేయు కార్యములకు దేవుడు మనకు డబ్బిచ్చుచున్నాడు, మరియు ఆయన మనలను ఆకాశము క్రింద అత్యంత ధనిక దేశంగా మనలను చేశాడు, అలాగైతే దానితో మనం ఏమిచేశామని దేవుడు మనలను అడగబోవుచున్నాడు. మనలను సంతోషపరచని కార్యముల కొరకు మనము ఎందుకు డబ్బు ఖర్చుపెట్టాము. దేశమునకు మాత్రమే కాదు అది వ్యక్తులకు కూడా, పెన్నీల నుండి మిలియన్‌ల డాలర్ల వరకు ప్రతి ఒక్కరికీ ఇవ్వబడినవి.

48. మనుష్యులు ఒకరినొకరు చంపుకొనుచున్నప్పుడు ఈ మధ్యలో నేను ఒక వ్యాసంలో చదివాను, అక్కడ ఇద్దరు కుర్రవాళ్ళు ఒక వేటాడే గుడారంలో పనిచేయున్నారు. ఒకతనికి అయిదుగురు పిల్లలు, మరొకతనికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. వారిలో ఒకరు ఎక్కువ పనిలేకుండా కూర్చొనేవాడు వారిలో ఇద్దరు పిల్లలు కలిగిన వ్యక్తి లేక అయిదుగురు పిల్లలను కలిగిన వ్యక్తి, ఇద్దరు పిల్లలుకలిగినవ్యక్తి కంటే ఎక్కువ పని అతనికవసరమై యున్నది, మరియు ఇతడు అతనితో వేటకు వెళ్ళాడు, మరియు ఇతడు అతనిని వీపు వెనుక తుపాకీతో కాల్చి చంపెను.

49. మనది ఆవిధమైన డబ్బుదేశము అలాటి భావన కలిగిన వారము ఆవిధమైన ఆత్మ ప్రజలను ఏలుచున్నది.

50. అప్పుడు క్రొత్త జన్మ ఎంత అవసరమైయున్నదో నీవు చూడగలవు. "నీవు తప్పక తిరిగి జన్మించవలెను. "అది తప్పక నా యొద్దకురండి రూకలు లేకయే కొనండి".

51. నాకు డబ్బు లేదు అని నీవు చెప్పలేవు, నీకు ఏ డబ్బు అవసరం లేదు. అది ఉచితంగా ఇవ్వబడియున్నది.

52. అమెరికావారగు మనము ప్రతీదాని కొరకు మన మార్గంలో డబ్బు చెల్లించుటకు మొగ్గుచూపుచున్నాము. అది మన యొక్క నానుడియై యున్నది. మనకు డబ్బు ఉన్నది. మనకు కావల్సిన వాటి కొరకు డబ్బు చెల్లించుచున్నాము. ఇతర దేశములకు మన డాలర్ల నోట్లను ప్రకాశింప చేయుచున్నాము. ఒక పర్యాటకుడు చక్కగా మంచి ఈకలతో వచ్చినపుడు, అమెరికావారు వారికి ఆహారము పెడతారు. అది దేవుని దృష్టిలో మురికిగా ఎంతో బాధాకరంగా యున్నది. అది పరలోకమునకు మన మార్గం కొనలేదు. అయితే అమెరికాలో ప్రతీదాని కొరకు మనము తప్పక మన దారి కొరకు చెల్లించవలసియున్నది.

53. మీరు భోజనశాలకు వెళ్ళి మీ ఆహారమును భుజిస్తారు. మరియు టేబుల్ మీద వేచియుండే ఆ స్త్రీ కొరకు మీరు కొంత డబ్బును ఉంచిన యెడల, ఆమె తన కనుబొమ్మలను కోపముతో చిట్లిస్తుంది, కంపెనీ ద్వారా ఆమెకు జీతం చెల్లించబడుటచేత ఆమె అక్కడ పనిచేస్తుంది. మరియు నీ బిల్లులో కనీసం 10% నీవు ఇవ్వవలసియున్నది. నీవలా చేయని యెడల ఆమె నిన్నొక పిసినిగొట్టువానిగా లేక నిన్ను వట్టి చర్మంగలవానిగా చూస్తుంది. ఆమె తన యొక్క జీతమును పొందుచూ అలా ప్రవర్తిస్తుంది (తె॥త॥దారుడు) అలా చేయుట ఒక అవమానము మరియు సిగ్గుచేటు అని నేను తలుస్తాను. ఈ దేశం మీదికి అది చాలా దయనీయమైన తీర్పు అని నేను తలుస్తాను. మంచిప్రజలుగా ఉండవలసినవారు, మంచిస్థలములు, దానిని అనుమతించవు. అయితే అదంతయు ఒక పెద్ద ఆత్మలోనికి వెళ్ళుచున్నది.

54. ఒకసారి నేను ట్రైన్‌లో ప్రయాణం చేయుచున్నాను. మరియు ఒక బరువులను మోయు వ్యక్తి (Porter) (పోర్టర్)...నేనొక చిన్న బ్రీఫ్ కేసును ఒక చేతితో మరొక చేతితో సూట్‌కేసును మరియు నా చేతుల క్రింద ఒక క్షవరము చేసుకొను సంచి ఉన్నది. మరియు నేను నడిచి వెళ్ళుచున్నాను. ఆ పోర్టర్ నా యొద్దకు నడుచుకుంటూ వచ్చి ఇలా అన్నాడు, "నేను వాటిని మోసి పెట్టనా?".

55. నేనన్నాను, "ఓ, నేను తిన్నగా ఆ రైలునొద్దకే వెళ్ళుచున్నానండి. నీకు చాలా వందనములు". అది దరిదాపుగా ఓ, 30 గజముల దూరంలో యున్నది.

56. అతడన్నాడు, "నేను వాటిని తీసుకొస్తాను". మరియు ఆ వ్యక్తి చిన్న వస్తువులను తీసుకొని ముందుకు నడవసాగాడు.

57. సరే అతడు ముందుకు వచ్చినపుడు నేననుకున్నాను, "బహుశా. .అతడు చెల్లించబడియున్నాడని నేనెరిగియున్నాను. అయితే నేనతనికి అరడాలరు ఇచ్చియున్నాను. బహుశా అతడు నా వస్తువులను దరిదాపు ఒక నిమిషం అతని యొద్ద ఉంచుకొన్నాడు, దరిదాపుగా ఈ ఆలయం చివరిలోపుగా అతడు వాటిని బండిలో ఉంచాడు. నేను మొదట ట్రైన్ మీద అడుగుపెట్టి వాటిని అందుకున్నాను. నేనతనికి అర్ధడాలరు ఇచ్చాను.

అతడన్నాడు, "ఒక్క నిమిషం!"

నేనన్నాను, "అయ్యా అదేమిటి?"

అతడన్నాడు, "నేను మీ కొరకు 3 బ్యాగులను మోశాను".

అతడన్నాడు, "అవునండి, అది సత్యమే. ఏమిటి, తప్పేమిటి?"

58. అతడన్నాడు, నా కనీసం ఛార్జీలు ఒక బ్యాగును మోస్తే 25 సెంట్లు అయితే నీవు నాకు ఇంకా 25 సెంట్లు ఇచ్చియున్నావు.

చూడండి అది అమెరికా వాదము, ప్రతిదానికీ మనం చెల్లిచంబడాలి.

59. నీవు నీ కారు మీద ప్రయాణం చేస్తుండగా అది ఒక గుంటలో పడినట్లైతే, దాన్ని బయటకు తీయుటకు నీకు ఎవరైనా అవసరము. నీవు వారికి చెల్లించుటకు సిద్ధపడాలి, కారణము వారు దాని కొరకు నీకు వెల కట్టబోవుచున్నారు. ఏదైనా బ్రద్దలయినట్లైతే వారు వచ్చి నిన్ను తీసుకొని వెళతారు అతడు మైలుకి ఇంత అని నీ మీద ఛార్జీ వేస్తాడు. మరియు ఒక వ్యవసాయదారుడు 10 సార్లలో 9 సార్లు తన ట్రాక్టర్‌ను బయటకు తోసినపుడు అది దానికంటే ఇంకా హీనంగా ఉంటుంది.

60. నీవు చేయించుకొనే ప్రతి పని కొరకు నీవు తప్పక వెల చెల్లించ వలసియున్నది. ప్రతిదీ "చెల్లించుటయో! డబ్బు! చెల్లించటయో! డబ్బు!".

61. అయితే ఇంకను పాపము ఎంత పెద్దగుంటలో నిన్ను త్రోసినది. పాపమనే గుంట నుండి ఎన్నడైనా ఎవరు బయటకు నిన్ను తీయగలరు? అయితే దేవుడు నిన్ను పాపమనే గుంటనుండి డబ్బులేకుండా, వెలలేకుండా, నిన్నెవరూ బయటకు తీయలేనపుడు ఆయన నిన్ను బయటకు తీస్తాడు.

62. చెడిపోయిన నీ కారును లాగుటకు వారికి ప్రియమైనంత సొమ్మును నీవు చెల్లించకపోయినట్లైతే నీవు ఆ గుంటలోనే ఉండిపోతావు. నీవు డబ్బును తప్పక కలిగియుండటమా– లేక గుంటలోనే ఉండటమా.

63. అయితే నీవెన్నడైనా పడియున్న అతిహీనమైన గుంట దయ్యము నిన్ను పాపము మరియు అవిశ్వామనే గుంటలోనికి పడద్రోసినది అయితే దేవుడు డబ్బులేకుండా వెలలేకుండా ఇష్టపూర్వకముగా నిన్ను బయటకు లాగగోరుచున్నాడు. అయితే నీవింకనూ పాపములోనే కొట్టుకుంటూ ఆ గుంటలోనేయుండి, కనీసం నీవు ఆయనను పిలువక పోయినట్లైతే.

64. ఆ బ్రద్దలయిన కారును బయటకు తీసినపుడు సాధారణంగా వారు ఒక పెద్దగొలుసును ఆ గుంటలో ఉన్న దాని మీదికి వేస్తారు, దాన్ని ఆ బంపర్ చుట్టూ ముడివేస్తారు. అప్పుడు బయటకు లాగడం ప్రారంభిస్తారు. మరియు ఆ కారు యొక్క శక్తి లాగుట ప్రారంభించినపుడు దాని మోటార్లు పనిచేయుట ప్రారంభిస్తాయి మరియు నిన్ను బయటకు లాగుతాయి.

65. దేవుడు పాపమనే గుంటలో నిన్ను కనుగొనినపుడు మరియు ఆయన నిన్ను పిలుచుటను నీవు వినినపుడు ఆయన కల్వరిలో చుట్టూ చుట్టబడిన దేవుని ప్రేమ అనే గొలుసును క్రిందికి పంపి మరియు దాన్ని నీ హృదయంలో గాలం వేసి పరిశుద్ధాత్మ యొక్క శక్తిని అక్కడ ఉంచి నిన్ను పైకి లాగడం ప్రారంభిస్తాడు. మరియు దానికి నీకు ఏ ఖర్చు అవ్వదు. అయినా ఇంకను మనం పాపము అనే గుంటలోనే పడియున్నాము. ఏలయనగా మన జేబులోని డబ్బులతో దాని వెలను మనం చెల్లించలేము. అమెరికావారగు మనము మన జేబులోని డబ్బులతో దాన్ని చెల్లించగలమని మనము అనుకొనుచున్నాము. అయితే దాన్ని నీవు చేయలేవు. అది డబ్బు లేకుండా లేక వెల లేకుండాయై యున్నది. సంఘములో దాన్ని నీవు చెల్లించలేవు. యేసు దాన్ని శిలువలో చెల్లించియున్నాడు. అయితే ప్రజలు దాన్ని గూర్చి సిగ్గుపడుచున్నారు. వారు దానిని తమ మార్గంలో ఆశించుచున్నారు. దాన్ని నీవు స్వీకరించుటకు దేవుడు తన మార్గమును కలిగియున్నాడు, మరియు అది ఉచితమైనది, నీవు దాన్ని తీసుకున్నట్లైతే.

66. సాధారణంగా వారు నిన్ను గుంటలోనుండి బయటకు లాగినపుడు నీవు నీ దేహమంతట గీరుకొనిపోయి ఉంటావు, నీవు హాస్పటల్‌కు వెళ్ళవలసియున్నది. మరియు వారు నీ కొరకు పని ప్రారంభించక ముందు ఒక్క పని కూడా చేయకముందు వారు ఇలా అడుగుతారు, "ఈయన బిల్లును చెల్లించేదెవరు? మేము ఆ గాయములను కుట్టివేసినట్లైతే మేము దానిలో నూనె పోసినట్లైతే రక్తం విషమై నీకు హానికలుగకుండా నీవు ఇంజక్షన్స్ ఇచ్చినట్లైతే ఎలాటి భద్రతను నీవు కలిగియున్నావు?. వారు ఏ ఒక్క పనికూడా చేయక ముందే అది తప్పక డబ్బు వరుసలో ఉండవలసియున్నది.

67. అయితే ప్రభువు తన ప్రేమ అనే గొలుసును నీ హృదయం చుట్టూ వేసి, మరియు పాపమనే గుంటలో నుండి ఆయన నిన్ను లాగుచున్నాడు. విరిగిన ప్రతి హృదయమును ఆయన బాగుచేస్తాడు, పాపమునంతటిని తీసివేస్తాడు. మరియు దాని బిల్లు ఇక ఎంతమాత్రము నీకు వ్యతిరేఖంగా గుర్తుండకుండా మరచిపోవుట అను సముద్రములో దాన్ని వేయుచున్నాడు. "డబ్బులేకుండా, వెల లేకుండా రండి" నీవు ఎంత

హీనముగా కోయబడి నప్పటికీ నీవు ఎంత హీనముగా చితకకొట్టబడినప్పటికీ, నీ కుటుంబము ఎంత చేసినప్పటికీ, నీవు ఏమి చేసినప్పటికీ దానికి వెల లేదు. ఆయన నీ గుండెపోటులను స్వస్థపరచి నీ దుఃఖములన్నిటిని తీసివేయును. "మన పాపములను బట్టి ఆయన గాయపర్చబడెను, మన అతిక్రమముల కొరకు ఆయన నలుగగొట్టబడెను, మన సమాధానార్ధమైన శిక్ష ఆయన మీద పడెను? మరియు ఆయన పొందిన దెబ్బల చేత మనం స్వస్థత పొందాము. అదంతయూ ఉచితమే.

68. మనము దానిని స్వీకరించట్లేదు, దానికి కారణం ఏమనగా తప్పు ఆత్మ ద్వారా మనం ఒక సంస్థగా మారియున్నాము. ఒక దేశం యొక్క ఆత్మచేత, లోకము యొక్క ఆత్మచేత మనం జయించబడి యున్నాము, దేవుని ఆత్మకు బదులుగా, పరిశుద్ధాత్మకు బదులుగా జయించబడుటకు బదులుగా, అది నిన్ను సర్వసత్యంలోనికి నడిపిస్తుంది. మరియు బైబిల్‌ను యదార్ధంగా చేస్తుంది.

69. కొద్దికాలం క్రితం నేనొక నాస్థికునితో మాట్లాడుచుంటిని, అతడన్నాడు, "మిస్టర్ బ్రెన్‌హామ్ దాన్ని ఆలోచించు, ఈ జీవితం యొక్క దౌర్భాగ్యమంతయు మనము కలిగియున్న ఆ ఒక్కటి మాత్రమే, ఆ పాత యూదా వ్రాతల ద్వారా మనం రక్షించబడ్డామా".

70. ఓ, నేనన్నాను, "అయ్యా, బహుశా నీవు కలిగియున్నదంతయు అది మాత్రమే కావచ్చు, అయితే నేను తప్పక దానికంటే ఎక్కువైన దానిని కలిగియున్నాను. అయితే దానిని వ్రాసి, దాన్ని ఋజువు చేసి దాని యొక్క ప్రతీ వాగ్ధానమును యదార్ధంగా చేసిన వాని యొక్క ఆత్మను నేను కలిగి యున్నాను". దాన్నెలా తీసుకోవాలో అతనికి తెలియదు.

71. చూడండి నీవు తప్పక వచ్చి రూకలు లేకుండా, వెల లేకుండా దాన్ని కొనవలసి యున్నది. దానికి ఏల వెల లేదు. ఇచ్చు ఇంచు వారందరికీ అది ఉచితమై యున్నది. వచ్చువానిని రానిమ్ము. దేవుడు నిన్ను గుంటలో నుండి లాగుతాడు.

72. ఆ శృంగారమనే దేవాలయం వద్ద ఉన్న ఆ మనిషి వలె. తల్లి గర్భము నుండి మొదలుకొని అతడు గుంటలో పడియున్నాడు, దెయ్యం ద్వారా అతడు కుంటివానిగా చేయబడ్డాడు. అతని యొక్క జీవనోపాధి ఏమనగా దారి వెంబడి వెళ్ళే ప్రజలను ధర్మం అడుగుటయే, ఆ ఉదయమున అతడు ఆ ద్వారమునొద్ద కూర్చునియుండగా ఇద్దరు పెంతెకొస్తు బోధకులు నడిచి వచ్చుటను అతడు చూశాడు. వారి యొద్ద ఒక చిల్లిగవ్వ కూడా లేదు, ఏలయనగా అతడన్నాడు, "వెండి బంగారములు నా యొద్ద లేవు" ఒక డైమ్ నాణెం అనగా ఒక అతి చిన్న వెండి రూకయై యున్నది. "వెండి బంగారములు నా యొద్ద లేవు".

73. ఆ మనిషి ఈవిధంగా తలంచియుండవచ్చును, "నేను నా గిన్నెను తీసుకోవల్సిన పనిలేదు". బహుశా అతడు తగినంత డబ్బును కూడబెట్టుటకు ప్రయత్నించుచుండెను. అతనికి 40 సంవత్సరములు, బహుశా అతడు వైద్యులు అతనికి రెండు చంక కర్రలు చేయునట్లుగా తగినంత డబ్బును కూడబెట్టుటకు అతడు ప్రయత్నించుచుండెను, కారణం ఏమనగా నడుచుటకు అతడు చీలమండలలో బలహీనతను కలిగి యుండెను, వైద్యులు అతనికి ఒక ఆధారమునిచ్చుటకు అతడు వరుసలో నిలబడియుండి డబ్బును కలిగియుండెను. మరియు నిశ్చయంగా ఏమియు లేని ఈ పెంతెకొస్తు బోధకుల వైపు తన గిన్నెను అతడు ఎత్తిపట్టవలసిన అవసరత లేకుండెను. అవకాశం, వారు...వారు చాలా పేదవారై యున్నారు, అతడెన్నడైనా వారి యొద్దనుండి ఒక చిన్న రూకను కనుగొనుట కష్టమై యుండెను.

74. అయితే అతడు వారి ముఖములోనికి చూసినపుడు! ఒకరు యవ్వనస్థులు మంచి యవ్వనప్రాయంలో మరియు ఎఱ్ఱనిరంగుతో వెలుగు చున్నాడు, మరొకరు వృద్ధుడు మరియు ముడతలు పడినవాడు, యోహాను... పేతురు, మరియు యోహాను ఆ ద్వారంనొద్దకు వెళ్ళగా ఆ యవ్వనప్రాయంలో ఉన్న మనిషిలో ఏదో అతడు చూసెను. ఆ ప్రకాశించుచున్న ఎర్రనిరంగు ఒక సాధారణమైన వానికంటే కొంచెం గొప్పగా ఉండెను. ఆ ముడతలు క్రింద విచారములున్నవి, మరియు గలిలియ సూర్యుడు ఆ వృద్ధ జాలరి

యొక్క ముఖమును ఎఱ్ఱగా మార్చివేసినది. అయినను వారిలో "చెప్పన శక్యముగాని మహోమాయుక్తమైన ఆనందము ఉండెను. కొంత భిన్నమైన దానినేదో అతడు వారిలో చూచెను.

75. నీకు తెలుసా, క్రైస్తవ్యమును గూర్చి అక్కడ ఏదో ఉన్నది. అది ప్రజలను భిన్నంగా కనబడునట్లు చేస్తుంది. వారు ప్రపంచమంతటిలోనే చక్కని వారై యున్నారు.

76. వృద్ధుడైన అపొస్థులుడైన పేతురు ఇలా అన్నాడు, "వెండి బంగారములు నా యొద్ద లేవు" మరొక మాటలో "నీవేవిధమైన చంకకఱ్ఱలు కొనుటకు నేను సహాయపడలేను, వెండిబంగారునాణెములు మా యొద్ద లేవు. అయితే నేను అలాటి వాటిని కలిగియున్నట్లైతే! " తేనెయు రక్షణ యొక్క ద్రాక్షరసము అను ఆనందములను ఆయన నుండి ఈవ్యక్తి కొనుక్కోవలసి ఉండెను. పెంతెకొస్తు నుండి దానికి 2,3 దినములకు ముందే అతడు అక్కడకు వచ్చియుండెను. అక్కడ అతనికి ఏదో సంభవించినది.

77. యవ్వనస్థుడైన యోహాను దానికి గొప్ప "ఆమేన్" చెప్పి ఆకస్మికముగా కదిలి అతని ముఖములోనికి చూసెను.

78. ఏమిజరిగినది, ఆ జాలి అను ఆయన యొక్క దయ అను గొలుసు ఇలా చెప్పినది, "నేను రోగులమీద దయను కలిగియున్నాను", అదే ఆత్మ ఆ వృద్ధులైన జాలర్ల హృదయములో చోటుచేసుకున్నది. "డబ్బు విషయమైతే నా యొద్ద ఏమియు లేదు. అయితే నా యొద్ద ఒకటున్నది. అది దాని స్థానమును ఒక 10 లక్షల సార్లు తీసుకొనుచున్నది. అలాటిది నా దగ్గర ఉన్నట్లైతే!".

79. ఇప్పుడు గుర్తుంచుకోండి పేతురు ఒక యూదుడై యున్నాడు. మరియు సహజంగా వారు డబ్బును ప్రేమిస్తారు, అయితే ఈ యూదుడు మార్పుచెందియున్నాడు. అలాటివి నాకున్నట్లైతే నేను నీ కొరకు అమ్మివేస్తాను.

80. అయితే అలాటివి నాకున్నట్లైతే నేను నీకు వాటిని ఇచ్చివేస్తాను!. అలాటివి నాకున్నట్లైతే! నా జేబులో ఒక రూక కూడా లేదు. ఒక రొట్టె ముక్కను కూడా నేను కొనలేను. నేను ఏమీ కూడా కొనలేను కనీసం నా

దగ్గర ఒక్క పైసా కూడా లేదు. అయితే నేను కలిగియున్న దానిని నీవు స్వీకరించినట్లైతే, నేను దాన్ని నీకిస్తాను, ఏలయనగా అది నాకు ఇవ్వబడినది". అదే మనకు అవసరమైయున్నది, "అలాటిది నాకున్నట్లైతే నీకిస్తాను".

"అయ్యా నీవేమి కలిగియున్నావు?"

81. వెలలేకుండా నేను ఆయన కొరకు పాలను, తేనెను అక్కడ అమ్ముచున్నాను. నేను దానిని నీకిస్తాను. దానికి నీవు నాకు ఏమి బాకీ ఉండవు. నీవు దానిని స్వీకరించగలిగినట్లైతే, నేను నీకు దానిని ఇస్తాను. నీకు వెలకట్టే వారివలె కాదు, అయితే నీకు ఇచ్చువారివలె ఇస్తాను.

82. కారణము, "మీరు ఉచితముగా పొందితిరి, తిరిగి దానిని ఉచితముగా ఇయ్యుడి, అది దానికి మూడురోజుల క్రితము ప్రభువుచేత అది ఆజ్ఞాపించబడి యున్నది. "మీరు సర్వలోకమునకు వెళ్ళి సర్వసృష్టికి సువార్తను బోధించుడి. నమ్మి బాప్తిస్మము పొందినవాడు రక్షించబడును, నమ్మనివానికి శిక్ష విధించబడును. నమ్మినవారి వలన ఈ సూచకక్రియలు కనబడును, నా నామమున వారు దయ్యములను వెళ్ళగొడతారు, వారు క్రొత్త భాషలతో మాట్లాడతారు, మరణకరమైనది ఏది త్రాగినను అదివారికి హాని చేయదు, వారు సర్పములను ఎత్తిపట్టుకొన్నప్పుడు, అవి వారికి హాని చేయవు. మీరు ఉచితముగా పొందియున్నారు. ఉచితముగా దానిని వారికి ఇయ్యుడి. ఆ యూదుడు మార్పు చెందియున్నాడు. (బ్రదర్ బ్రెన్హాం వేదికను 4సార్లు తట్టుచున్నాడు- సంపా).

83. అమెరికాలో మనకు అవసరమైనది ఏమనగా మత విధినిర్వహణ కు బదులుగా, దాని స్థానమును పరిశుద్ధాత్మ తీసుకొనుటయే. "ఉచితముగా పొందితిరి, ఉచితముగానే ఇయ్యుడి.

84. "అలాటిదే నజరేయుడైన యేసుక్రీస్తునామములో నేను నీకు ఇచ్చుచున్నాను, నీవు లేచినిలబడుము", సృష్టికర్తయొక్క మార్పుచెందని నామములో విశ్వాసము. ఆశ్చర్యములేదు, అతడు గంతులు వేయుచూ, ఎగురుకొంటూ దేవునిని మహిమపర్చాడు!.

85. ఓ గొప్పకార్యములు నీకు తెలుసా? బహుశా అతడు 40 సం॥ల నుండి వేచియుండి కొంత డబ్బును సంపాదించి చంక కర్రలను కొనుక్కొనుటకు ప్రయత్నించుచున్నాడు. అయితే దానిని అతడు చేయలేకపోయాడు. అయితే తిన్నగా ఎంతో తిన్నగా ఎదురుచూడని సమయంలో, మరియు ఎదురుచూడని అల్పులైన మానవుల ద్వారా అతడు కోరిన దానిని పొందియున్నాడు. దేవుడు దానిని ఆవిధానంలో దాన్ని చేసినందుకు నీనెంతో సంతోషిస్తాను.

86. ఒక రాత్రి, ఒక చిన్న పరిశుద్ధ రోలర్లు అని పిలువబడు వ్యక్తుల నుండి డబ్బు కొనలేనిదానిని నేను కోరుకున్న దానిని నేను కనుగొని యున్నాను. విద్యలేని పామరులు చదువులేనివారు దరిద్రంగలిగి బట్టలు వేసుకున్నవారు, ప్రారంభంనుండి నీగ్రోలైన వారి మధ్యలో ఆ బయట నేలమీద మార్పు చెందిన ఒక చిన్న కొట్టు ఉన్నది. ఒక విలువైన ముత్యమును నేనక్కడ కనుగొన్నాను, ఆ నల్లటి చీకటి వంటి ముఖంకలిగిన వ్యక్తి నా ముఖంలోనికి చూచి ఇలా అన్నాడు, "నీవు విశ్వసించినప్పటి నుండి పరిశుద్ధాత్మను పొందియున్నావా?". ఓ, అది నేను పొందవలసిన ఒకటై యున్నది. నేను అలాటి వారి మధ్యలో నేను దాన్ని కనుగొనుటకు ఎదురు చూడలేదు. అయితే నాకవసరమైన దాన్ని వారు కలిగియుండిరి.

87. ఈ దినమున ఐక్యరాజ్యసమితి మనం కలిగి ఉన్న దానిని వారు అంగీకరించరు. అయితే వారికవసరమైనది అదియే. కృశ్చేవ్, మిగిలిన వారందరికి క్రీస్తు, పరిశుద్ధాత్మ యొక్క బాప్తీస్మం అవసరమై యున్నది. అది వారి అస్తవ్యస్థముగా ఉన్న స్థానములను మార్చి వేస్తుంది. ద్వేషించుచున్న మనుష్యులను అది సహోదరులుగా మారుస్తుంది. అది దురాశను, ద్వేషాన్ని మరియు కలహమును నీలో నుండి తీసివేస్తుంది, మరియు ప్రేమను, సంతోషాన్ని, సమాధానం, మంచితనాన్ని మరియు కృపను నీలో ఉంచుతుంది.

88. అవును, ఎదురుచూడని స్థలములలో నీవు వేటికొరకైతే ఎదురు చూస్తున్నావో వాటిని నీవు అక్కడ కనుగొంటావు.

89. ఇశ్రాయేలు యొక్క ప్రజలు అరణ్యంలో వారి యొక్క పెదవులు రక్తం కారుచుండగా దాహం కొరకు వారి నాలుకలు నోటిలో నుండి బయటకు వ్రేలాడుచుండగా, వారు ఐగుప్తులో దోచుకున్నవాటి అన్నింటి వల్ల వారికి ఏం ప్రయోజనం కలుగుతుంది? ఒక చిన్న చల్లని గుక్క నీరు కోసం వారు ఐగుప్తీయుల నుండి దోచుకున్నదంతయూ ఇచ్చేసినా అది దొరుకుతుందా! అరణ్యంలో వారి యొక్క నాయకులు ఊట నుండి ఊటకు గుంటల్లో నుండి నీళ్ళ మడుగుల యొద్దకు వారిని నడిపారు. అయినను అవన్నియు ఎండిపోయినవి.

90. అప్పుడు వెలలేకుండా డబ్బు లేకుండా అది వచ్చినది! ఆ స్వరము ప్రవక్తతో ఇలా మాట్లాడి చెప్పినది. “ఆ బండతో మాట్లాడుము”. అది అరణ్యంలో ఎంతో ఎండిపోయినబండ. నీరంటే దానికి ఎంత దూరంగా ఉంటుందో అక్కడ వెల లేకుండా డబ్బు లేకుండా వారి దాహం తీర్చబడినది. “బండతో మాట్లాడుము” బండకు చెల్లించుటకు కాదు, అయితే “బండతో మాట్లాడుము”.

91. ఆయన ఇంకా ఈ రాత్రి ఆ బండగా యున్నాడు. సొమ్మసిల్లిన స్థలములో ఆయన ఒక బండగా యున్నాడు. ఆ సొమ్మసిల్లిన దేశంలో నీవు ప్రయాణం చేస్తున్నట్లైతే, ఆ బండతో మాట్లాడుము. ఆయనకు నీవు చెల్లించ వలసిన పని లేదు. ఆయనతో మాట్లాడుము. ఆపత్కాలములో ఆయన ఒక నమ్ముకొనదగిన సహాయకుడు. నీవు రోగిగాయున్నట్లైతే ఆ బండతో మాట్లాడుము. నీవు పాపరోగంతో యున్నట్లైతే ఆ బండతో మాట్లాడుము. నీవు చింతతో యున్నట్లైతే ఆ బండతో మాట్లాడుము.

92. అది ఎక్కడైనను ఉన్నట్లుగా కనబడుచున్నది...ఆ చిన్న స్థలములలో అది ఆ ఊటల యొద్ద నీరు లేనట్లుగా కనబడుచున్నట్లైతే, ఆ కొండల మీదను నీరు లేనట్లుగా కనబడుచున్నట్లైతే, బండ యొద్ద నీరున్నది. మానవుడు త్రోసివేస్తూ తలంచుచున్న వాటిని దేవుడు చేస్తాడు. ఆ బండ అరణ్యంలోని ఒక అత్యంత ఎండిపోయిన స్థలమైయున్నది, అయితే “బండతో మాట్లాడుము” అని ఆయన అన్నాడు.

93. ఈ దినమున ప్రజలు ఎంతో మోసగించబడియున్నారు. ఈ దినమున కొందరు కొన్ని ప్రార్థనలు వల్లించి కొన్ని ప్రార్థనలు చెప్పుటకు యజమానికి కొంత చెల్లించినట్లైతే, వారి మార్గానికి చెల్లింపు జరుగుతుందని వారనుకొనుచున్నారు. వారెక్కడో ఒక పెద్ద ఆలయమును నిర్మించినట్లైతే లేక శరీరాశలో జీవించుచున్న ఒక ధనవంతుడు ఆ ఆలయం కొరకు డబ్బు చెల్లించినట్లైతే, అతని కొరకు ఎవరైనా ప్రార్థించినట్లైతే, అది సరిపోతుందని అతడు తలుస్తాడు, దేవునికి నీ మురికిడబ్బులు అవసరం లేదు. (సహోదరుడు బ్రెన్‌హామ్‌గారు వేదికను 3సార్లు తట్టుచున్నారు). నీ నుండి ఆయన కోరినదంతయూ నీ జీవితం మరియు నీవు ఆయనతో మాట్లాడుటయే. దేవుడు నీకు డబ్బిచ్చియున్నాడు. నీకు సంతుష్టినియ్యని వాటి కొరకు దాన్ని ఖర్చుపెట్టవద్దు. నిన్ను సంతోషపరిచేవాటి కొరకు వాటిని ఖర్చుపెట్టుము. అయితే నీకు నిజమైన సంతుష్టి కావాలంటే నీవు బండతో మాట్లాడు వరకు నీవు దాన్ని పొందలేవు.

94. డబ్బులేకుండా లేక వెల లేకుండా ఆయన జీవజలములను తెచ్చియున్నాడు. వారు త్రాగియున్నారు, వారి ఒంటెలును త్రాగియున్నవి. వారి పిల్లలు త్రాగియున్నారు, మరియు ఇంకను అది ఎడారిలో ప్రవహించు చున్న ఊటగా యున్నది.

95. అలాగునే ఈ దినమున ఈ అలసిపోయిన దేశంలో, నశించుచున్న ప్రజలకు ఆయన బండగా యున్నాడు. “ఆయన యందు విశ్వాసం ఉంచువాడు నశింపక నిత్యజీవం పొందుతాడు”.

96. గమనించండి ప్రతీరాత్రి వారు ఆహారమును గూర్చి తిరుగులాడే పనిలేదు. ప్రతి రాత్రి వారికి తాజాగా ఆహారము తేబడియున్నది.

97. మనము ఈ దినమున బయటకు వెళ్ళి ఒక రొట్టెముక్కను తెచ్చుకుంటాము. నీవొక అడుక్కునేవాడవైతే నీవు ఒక కొట్టుయొద్దకు వెళ్ళి ఇలా చెబితే, “నా కొక రొట్టె కావాలని కోరుచున్నాను”.

98. అతడంటాడు, “మొదటిగా నీ పావలా చూపించు. దాన్ని కొనుటకు తప్పక 25 పైసలు ఉండవలసియున్నది.

99. నీవు దాన్ని పొందినపుడు నీకు ఏమి వచ్చినది? అది ఒక చిన్న ఆహారమైయున్నది. అయితే అది ఎన్నడైనా గోధుమ ఉత్పత్తిచేయు అతిహీనమైన పదార్ధమును నీవు కలిగియున్నావు. వారు దానిలోని నూనెనంతా విటమిన్‌లన్నియు తీసివేసి వాటిని పందులకు వేస్తారు. దాన్నొక ముద్దగా కలిపి కొంచెం నూనె కలిపి మురికి చేతులతో మురికిగా ఆ రొట్టెను తయారు చేస్తారు. ఆ బేకరీలలో నుండి నీవు కొన్న ఆ రొట్టెలో కొన్నిసార్లు వెంట్రుకలు, అసభ్యమైన వస్తువులు, అనేక మురికి పదార్ధములు ఆ బేకరీల లోని రొట్టెలలో పడతాయి. పాపులైన ప్రజలు సుఖవ్యాధులుగలవారు మరియు సమస్తము దానిలోనికి మిశ్రమమగుచున్నది. అది ఎలాగు తయారు చేయబడినదో నీవు చూసినట్లైతే కనీసం నీవు దాన్ని తినవు. మరియు ఇంకను నీవు 25 పైసలు చెల్లించనట్లైతే అది నీకు రాదు.

100. ప్రతీ రాత్రి డబ్బు లేకుండా వెలలేకుండా దేవదూతల ద్వారా తయారుచేయబడిన ఆహారముతో ఆయన వారిని పోషించాడు. మరియు ఈ దినమున నీవు జీవమిచ్చుటకు, ఆత్మసంబంధమైన జీవమిచ్చుటకు పరలోకము నుండి దిగివచ్చిన ఆ రొట్టె క్రీస్తును సూచిస్తుంది.

101. మరియు దేవుడు తన పిల్లలకు ప్రతిరోజు ఒక క్రొత్త అనుభవమును ఇచ్చియున్నాడు. మీరు గుర్తుంచుకోండి వారు ఆ రొట్టెను దాచుకొన్నట్లైతే అది బూజుపట్టినది.

102. దాన్ని గూర్చి ఒకరిలా చెప్పుటను మీరు వింటారు, "సరే, నాకున్నది...నేనొక లూథరన్‌యై ఉన్నానని నేను నీకు చెబుతాను. నేనొక ప్రెస్బిటేరియన్‌ను, ఒక బాప్టిష్టును, నేనొక పెంతికొస్తును" అది కేవలం మురికి చేతులతో చేయబడిన రొట్టె. అక్కడ దానికున్నదంతయూ అదియే, మురికిగా, మురికి చేతులతో చేయబడినది.

103. అయితే ఒక సాక్ష్యమును ఒక అనుభవమును నీవు తాజాగా విన్నప్పుడు, "ఈ ఉదయమున ప్రార్ధనలో పరిశుద్ధాత్ముడు నా ఆత్మకు తాజాగా బాప్తీస్మమును ఇచ్చియున్నాడు", ఓ సోదరుడా, అది దేవదూతల ఆహారమై యున్నది. ప్రతిరోజు తాజాగా పరలోకం నుండి ఆయన వారిని పోషించు చున్నాడు.

మనకు అవసరమైనది దీవెన జల్లులు.

మన చుట్టూ కనికరపు జల్లులు పడుచున్నవి

అయితే ఆ జల్లుల కొరకు మనం బ్రతిమలాడుచున్నాము.

104. ఓ, అవును, ప్రభువా క్రీస్తు యొక్క జీవపు రొట్టెను పరలోకం నుండి తాజాగా క్రిందికి పంపుము. దానిని నా హృదయంలో ఉంచుము. మరియు నన్ను ఆయన సన్నిధిని అనుభవించనిమ్ము.

105. నిశ్చయంగా వారు కృతజ్ఞులై యుండిరి, వారు వందనస్థులుగా యున్నారు. దేవుని ఆత్మ ద్వారా పుట్టిన యే పురుషుడైనా, యే స్త్రీయైనా, మరియు పరిశుద్ధాత్మ పొందినవారు ఎల్లప్పుడు వారు కృతజ్ఞులుగా ఉంటారు. ఏది సంభవించినను లెక్కకాదు. నీవింకను కృతజ్ఞుడవై ఉంటావు.

106. ఆ కొండలమీద జన్మించియున్న చిన్న గుడ్డిబాలుడైన బెన్నీ వలె దరిదాపుగా 8 నెలల వయస్సులో అతని కన్నుల మీద శుక్లములు ఎదుగుట ప్రారంభమైనవి. అతని యొక్క తల్లిదండ్రులు పేదవారు ఒక పెద్ద మట్టికొండమీద వారు నివసిస్తున్నారు, మరియు అతడు చూడగల్గునట్లు ఆ చిన్న బెన్నీ కన్నులకు ఆపరేషన్ చేసినట్లైతే అది అతన్ని రక్షించునని వారు ఎరిగియున్నారు, ఇప్పుడు ఆ బాలునికి 12 సంవత్సరముల వయస్సు వచ్చినది. ఆ తల్లిదండ్రులు 1 సంవత్సరములో వారికి తగినంత ఆహారం సంపాదించుట వారికి కష్టముగా ఉన్నది. ఆ పిల్లవాని ఆపరేషన్ కొరకు వారు వెల చెల్లించలేదు.

107. ఆ చుట్టుప్రక్కలవారందరూ ఆ చిన్న బెన్నీ గ్రుడ్డివాడుగా ఆ చిన్న పిల్లలతో అతడు ఆడుకొనుటకు ప్రయత్నం చేయుటను వారు చూసి యున్నారు. అతడు ఏమి చేస్తున్నాడో అతడు దానిని చూడలేదు. వారు అతని పట్ల చింతించారు. మరియు వారిలో ప్రతి ఒక్కరు ఆ సంవత్సరం కొంత అధికమైన పంటను పండించారు. వారు ఆ ఎండలో కొంచెం కఠినంగా శ్రమించారు. మరియు తొలకరిలో ఆ పంటలను వారు అమ్మివేసి నపుడు వారు ఆ డబ్బును తీసుకుని చిన్న బెన్నీని ట్రైన్ ఎక్కించి, వారు డాక్టర్ నొద్దకు అతనిని పంపారు.

108. వారు జయకరంగా అతనికి ఆపరేషన్ చేశారు. మరియు అతడు ఇంటికి తిరిగి వచ్చినపుడు ట్రైన్ దిగగానే ఇరుగుపొరుగు వారందరూ అతని చుట్టూ ప్రోగైనారు. అతని చిన్న ప్రకాశమైన కన్నులు మెరియుచున్నవి. అతడు వారి ముఖములను చూచుచుండగా అతడు కేకలు పెట్టి ఏడ్వడం ప్రారంభించినాడు.

109. అక్కడ ఉన్న కండక్టర్లలో ఒకరు ఇలా అన్నారు, “కుమారుడా ఆ ఆపరేషన్ కొరకు నీకు ఎంత ఖర్చైనది?”.

110. అతడన్నాడు, “మిష్టర్ అది ఎంత ఖర్చయినదో నాకు తెలీదు కానీ అయితే నేనెంతో సంతోషంతో ఉన్నాను. వారి ముఖములను చూడ గల్గుచున్నాను. వారే ధర్మం చెల్లించియున్నారు, ఈ ప్రజలే వెల.

111. ఆ రీతిగానే మనం భావిస్తాము. అది దేవునికి ఎంత ధర అయినదో నాకు తెలియదు, అయితే తనకు కలిగిన శ్రేష్ఠమైన దానిని నాకు ఇచ్చాడు అది ఆయన కుమారుడే. ఈ ఆత్మసంబంధమైన దృష్టిని కలిగి ఉండుటను బట్టి నేనెంతో కృతజ్ఞుడనైయున్నాను. నేను ఆయన ముఖంలోనికి చూసి ఆయన నా కొరకు చనిపోయాడని నేను తెలుసుకుంటాను. అది ఆయనకు ఎంత ధర అయినదో నాకు తెలీదు. ఆ ధరకు అంచనావేయు మార్గం మనకు లేదు. ఆ వెల ఎంతో పెద్దది. అది ఎలాగో నేను మీకు చెప్పలేను. అయితే నేను వందనస్థుడైయున్నాను, నేను కృతజ్ఞుడైయున్నాను. అది ఒకప్పుడు నేను గ్రుడ్డివాడను అయితే ఇప్పుడు నేను చూడగలుగు చున్నాను.

112. 25 సంవత్సరముల క్రితం మావో సోదరులు నా సమయం అయిపోయి ఉన్నదని చెప్పియున్నారు, నేనిక ఎంత మాత్రం జీవించనని వైద్యులు నాకు చెప్పారు. ఈ దినమున నేను సజీవునిగా ఉన్నాను అది దేవునికి ఎంత ధర అయినదో నాకు తెలీదు. అయితే నేను సజీవునిగా ఉన్నందుకు కృతజ్ఞుడనైయున్నాను.

113. ఒకప్పుడు నేను పాపిని, పాపములో, హృదయవేదనలతో, మరణకరముగా మరణించియున్నాను. అయితే ఈ దినమున మరణము నా విజయమైయున్నది. హల్లెలూయ! నేను ఆయన ముఖమును చూడగల్గునట్లు కేవలం అది నన్ను ఆయన సముఖమునకు తెచ్చినది. ఆయన దానిని ఒక ఆపరేషన్ ద్వారా మార్చియున్నాడు. ఆయన నా హృదయమును తీసుకుని ఒక నూతన హృదయంగా చేశాడు. ఏదో సంభవిచియున్నదని నాకు తెలుసు.

114. మినిసోటా రాష్ట్రంలో గత తొలకరిలో వార్తాపత్రికలో వ్రాసి యున్నారు. అక్కడ ఒక కుర్రాడు సైకిల్ తీసుకుని ఆ ఉదయమున సంఘములో సండేస్కూలునకు వెళ్ళియున్నాడు. అయితే మరొక యవ్వనస్థుడు తన పొరుగున ఉన్నవాడు అతనికి సండేస్కూలు అంటే పెద్ద లెక్కకాదు. అతడు తన బాల్య స్నేహితురాలను వెంటబెట్టుకుని స్కేటింగ్ చేయుటకు వెళ్ళాడు. (స్కేటింగ్ అనగా మంచులో చిన్న చక్రములవంటి బూట్లను ధరించి స్వారీచేయుట తె॥త॥దారుడు) మరియు అతడు ఎదిగిన మనిషై యున్నాడు. మరియు అతడు పలుచటి మంచులోనికి జారి పడిపోయినాడు. ఆ ఉదయమున అతడు తన బాల్యస్నేహితురాలితో వెళ్ళుచుండగా,ఈ కుర్రవానిని చూచి నవ్వి ఇలా అన్నాడు, “ఆలయమునకు వెళ్ళుచున్నవాళ్ళు తెలివిలేని ఒక మూఢులగుంపు” అతడు మంచులో పడిపోయినపుడు అతని బాల్యస్నేహితురాలు అతనికి దూరంగా వెళ్ళినది. ఆమె తేలికగా ఉన్నది, ఆమె దూరంగా వెళ్ళినది. అయితే ఆమె తిరిగి వచ్చి అతని మీద చేతులుంచినపుడు అతడు పక్షవాతం వచ్చిన వానిగా మంచు మీద పడి ఉన్నాడు.

115. అతని బాల్య స్నేహితురాలు ఐస్‌ను బ్రద్దలుకొట్టి అతనిని సమీపించుటకు ప్రయత్నించినది అయితే ఆమె ఎంతో బరువుగా ఉన్నది. “వెనుకకు వెళ్ళు! వెనుకకు వెళ్ళు! నీవును పడిపోతావు మరియు మనమిద్దరము పడిపోతాము అని ఆమెను చూచి అరిచాడు, కేకలు వేసాడు, కానీ అతని కేమియు సహాయం దొరకలేదు.

116. కొద్దిసమయానికి ఆ కొండమీద నుండి సైకిల్ తొక్కుకుంటూ ఆ చిన్నబాలుడు బైబిల్‌ను చేతిలో పట్టుకొని వచ్చుచుండెను. ఇతడు ఆ కేకలు విని తన సైకిల్‌ను వేగంగా తొక్కుకుంటూ అతని యొద్దకు వెళ్ళెను. ఈ కుర్రవాడు తన బైబిల్‌ను క్రిందపెట్టి ఆ మంచులో అతని యొద్దకు పరుగెత్తాడు. తన పొట్టతో ఆ మంచుపై ప్రాకుచూ తనపైన్ను మంచి బట్టలతో ప్రాకుకుంటూ చివరిగా ఆ మనిషి యొక్క చేతులను పట్టుకొని ఆ మంచులో నుండి అతడు బయటపడువరకు అతనిని పైకి లాగుచుండెను. అతడు పరుగెత్తుకుంటూ వెళ్ళి ఒక కారు కొరకు జెండా ఊపాడు. వారు ఒక ఆంబులెన్స్‌ను పిలచి అతనిని హాస్పటల్‌కు తీసుకుని వెళ్ళారు.

117. అతడు వెళ్ళి అంబులెన్స్ కొరకు, గుండెనిమ్ము రాకుండా వైద్యులు వ్రాసిన ఇంజెక్షన్స్ కొరకు మరియు తదితరమైన వాటికొరకు డబ్బు చెల్లించాడు. తర్వాత అతడు ఈ చిన్న కుర్రవాని యొద్దకు వచ్చాడు. అతడన్నాడు, "కుమారుడా, నేను నీకు ఎంత అచ్చియున్నాను".

అతడన్నాడు, "ఏమియు అచ్చిలేవు".

118. అప్పుడతడన్నాడు, "నేను నా జీవితమునే నీకు అచ్చియున్నాను" దానిని ఆలోచించండి, డబ్బు దాన్ని చెల్లించలేదు. అది అతని జీవితమై యున్నది.

119. ఆరీతిగానే మనం దేవుని పట్ల తప్పక ఆ భావం కల్గియుండాలి. మన మార్గమును దేని ద్వారానో కొనుటకాదు. అయితే మన జీవితములనే మనం దేవునికి అచ్చియున్నాము. కారణం పాపమనే గుంటలో మనం చనిపోతూ, మునిగిపోతున్నాము. దేవుడు తన యొక్క చేతులను మరియు త్రాడును మనచుట్టూ విసిరియున్నాడు.

నేను పాపంలో లోతుగా మునిగిపోవుచుంటిని,

సమాధానకరమైన ఒడ్డుకు దూరంగా ఉంటిని,

చాలా లోతుగా లోలోపట తుప్పుపట్టిపోతిని,

మునిగిపోతూ, ఏమాత్రం పైకి లేవలేని ఓడనైతిని,

అయితే సముద్రపు యజమానుడు
నిరాశలో ఉన్న నా కేకను విన్నాడు,
నీళ్ళలో నుండి నన్ను పైకి లేపియున్నాడు
ఇప్పుడు నేను క్షేమంగా ఉన్నాను.

120. నా జీవితమును నేను ఆయనకు అచ్చియున్నాను. నీ జీవితమును నీవు ఆయనకు అచ్చియున్నావు. నీవు ఆయనను సేవించుటకు నీ జీవితమును నీవు ఆయనకు అచ్చియున్నావు, దానిని ఇచ్చుటకు కాదు నీ సంఘశాఖను గూర్చి ఇటు అటు తిరుగుచు గొప్పలు చెప్పుకొనుటకాదు, మరియు ఇతరులను విమర్శించుటకు కాదు, అయితే వారిని ప్రభువైన యేసుక్రీస్తు యొక్క జ్ఞానమునకు తెచ్చుటకు, వారిని రక్షించుటకు మరియు ఇతరులను సేవించుటకే.

121. ముగింపులో తప్పిపోయినన కుమారుని గూర్చి ఇది చెప్పాలి. అతడు తనకున్న ఆస్థినంతయు దుర్వాపారములతో పాడుచేసి మరియు అతడు ఇంటికి వచ్చుచున్నప్పుడు...అతడు ఒక పందులదొడ్డిలో ఉంచబడినాడు, మరియు అతనికి బుద్ధివచ్చినది. మరియు అతడన్నాడు, "నా తండ్రి ఇంట అనేకమంది సేవకులు సమృద్ధిని కల్గియున్నారు మరియు దాన్ని పంచుకొనుటకు సిద్ధంగా ఉన్నారు, మరియు నేనైతే ఇక్కడ ఆకలితో చనిపోవు చున్నాను", అతడు ఒక వేళ ఇలా చెప్పుటకు ప్రయత్నిస్తే, "నాకు కొంత డబ్బున్నట్లైతే నేను పాడుచేసిన దాన్ని మరలా నా తండ్రికి నేను తిరిగి చెల్లిస్తాను అని అనుకుంటే?". అయితే తన తండ్రి యొక్క స్వభావం అతనికి తెలుసు, మరియు అతడన్నాడు, "నేను లేచి నా తండ్రి యొద్దకు వెళతాను".

122. తండ్రి ఎన్నడూ ఇలా చెప్పలేదు, "కుమారుడా, ఒక్క నిమిషం ఆగు, నీవు తిరిగి నా డబ్బును తీసుకొని వచ్చుచున్నావా?" లేదు, అతని పాపములను బట్టి అతనికెన్నడూ ధరకట్టలేదు. అతడు తిరిగి వచ్చినందుకు ఆయన సంతోషించి ఉన్నాడు. అతనికి బుద్ధివచ్చినందుకు తండ్రి ఆనంద పడ్డాడు, ఏలయనగా అతడు అతని కుమారుడైయున్నాడు. అతడు తన సొంత కుమారుడై యున్నాడు. అతడు అతని సొంతబిడ్డ దారిగుండా ఇంటికి

వచ్చినందుకు అతడు సంతోషించియున్నాడు, ఇప్పుడు, అతని పాపమును తండ్రి లెక్కించలేదు. అయితే అతనికి బుద్ధివచ్చినందుకు సంతోషించాడు. మరియు అతడన్నాడు, "నేను నా దేవుని యెదుటను, నా తండ్రి యెదుటను పాపం చేసియున్నాను, నేను లేచి ఆయన యొద్దకు వెళతాను.

123. మరియు అతడు దూరంగా ఉన్నప్పుడే తండ్రి పరుగెత్తుకొని పోయి అతనికి ముద్దుపెట్టెను. మరియు అతడన్నాడు, "క్రొవ్విన దూడను వధించుడి", డబ్బులేకుండా, "శ్రేష్ఠమైన, అంగీని తీసుకునిరండి, డబ్బులేకుండా "ఉంగరాన్ని తెండి", డబ్బులేకుండా, "ఆ ఉంగరాన్ని అతని చేతికి పెట్టండి మనము తిని త్రాగి సంతోషపడదాము, ఏలయనగా, ఈ నాకుమారుడు తప్పిపోయాడు మరియు ఇప్పుడు దొరికాడు. అతని చనిపోయాడు మరియు ఇప్పుడు బ్రతికాడు. దాన్ని గూర్చి మనమందరం సంతోషించుదము".

124. స్నేహితులారా ముగింపులో దీన్ని చెప్పనివ్వండి. కేవలం నిన్ను తృప్తిపర్చునది, నిజమైనవి అక్కడ ఉన్నవి, అక్కడ కేవలం మంచి వస్తువులు ఉన్నవి. అవి డబ్బుతో కొనబడలేవు. యేసుక్రీస్తు ద్వారా అవి ఉచిత ములైన వరములైయున్నవి, నీ ఆత్మరక్షణ, ఆనందము, వచ్చి భుజించండి మరియు సంతుష్టి నొందండి.

ఆహారము కాని దాని కొరకు మీరేల రూకలిచ్చెదరు?

సంతుష్టి కలుగజేయని దాని కొరకు మీ కష్టార్జితమును ఎందుకు వ్యయపరచెదరు?.

నా మాట జాగ్రత్తగా ఆలకించి మంచి పదార్థం భుజించుడి...మీ ప్రాణముసారమైన దానియందు సుఖింపనియ్యుడి.

చెవియొగ్గి నా యొద్దకురండి

మీరు వినిన యెడల మీరు బ్రతుకుదురు

నేను మీతో నిత్యనిబంధన చేసెదను,

దావీదునకు చూపిన శాశ్వతకృపను మీకు చూపుదును.

125. శాశ్వతమైనవన్నియు, మంచివస్తువులన్నియు, రమ్యమైన వస్తువులన్నియు, నిత్యమైన వస్తువులన్నియు, ఉచితమై యున్నవి. వాటికి నీకు ఏ వెలయు లేదు. ఈ గ్రంథము యొక్క ముగింపులో ఇలా వ్రాయబడి యున్నది. అది చెప్పుచున్నది, “ఇచ్ఛయించువానిని జీవజలమును ఉచితముగా పుచ్చుకొననిమ్ము, దప్పిగొనినవానిని రానిమ్ము” డబ్బులేకుండా వెల లేకుండా, సంతుష్టి కలుగజేయని దాని కొరకు మీరు రూకలెందుకు వెచ్చించెదరు, నిజమైనవే నిన్ను సంతోషపరుస్తాయి. అవి ఉచితము. వెళ్ళి అవి నీ ద్వారా దాచబడినవి కావు.

మనం ప్రార్ధన చేద్దాం.

126. ఇప్పుడు ప్రార్ధనలో మనం మౌనంగా ఉండగా ఈ ఆవరణములో ఈ ఉదయము ఈ ఊటలో నుండి త్రాగినవారెవరైనా ఇంకా ఈ లోకసంబంధమైన కోర్కెలు మీలో ఉన్నట్లైతే, మీరు మా యొక్క త్రాగే స్థలమును మార్చుకొనగోరినట్లైతే ఈ ఉదయమున నీ ద్రవ్యమును మార్పిడి చేసుకొనగోరుచున్నావా? నీవు దేవుని నుండి కొనగోరుచున్నావా? (డబ్బు లేకుండా వెల లేకుండా) ద్రాక్షరసము పాలు, ద్రాక్షరసము యొక్క సంతోషములు? మీ చేతిని ఎత్తి ఇలా చెప్పగలరా, “బ్రదర్ బ్రెన్‌హామ్ మీరు ప్రార్ధనచేయుచుండగా నన్ను జ్ఞాపకం చేసుకోరా?” అయ్యా, ప్రభువు మిమ్ములను దీవించును. అయ్యా ప్రభువు మిమ్ములను దీవించును. అయ్యా ప్రభువు మిమ్మును దీవించును. సహోదరీ, ఎవరైనా ఇతరులు అక్కడ ఇలా చెప్పగలరా బ్రెన్‌హామ్ సోదరుడా నీవు ప్రార్ధన చేయుచుండగా నన్ను జ్ఞాపకం చేసుకోరా.

127. యవ్వనస్థులైన మీలో కొందరు, అవును, మీ జీవనోపాధిని వ్యర్ధంగా ఖర్చుపెట్టియున్నారు. నీ తల్లి నీ కొరకు ప్రార్ధన చేసిన గంటలు నీ తండ్రి, నీకు చేయబడిన ఉపదేశమంతయు, అయినా ఇంకను నీవు దాన్ని ప్రక్కకు త్రోసివేసి, దెయ్యం యొక్క గుసగుసలు వినుటకు నీ చెవిని త్రిప్పావు. ఇప్పుడు లోకసంబంధమైన కార్యములను, లోకసంబంధమైన సంగీతమును నీవు ఆశించుచున్నావు. మరియు ఇప్పుడు తప్పిపోయిన కుమారుడు పందుల దొడ్డిలో అతనికి బుద్ధివచ్చిన రీతిగా, నీకు బుద్ధి

వచ్చుచున్నది. సోదరీ, సోదరుడా నీ చేతిని ఎత్తి ఇలా చెప్పగలవా? "దేవా నన్ను గుర్తుచేసుకొనుము. ఈ ఉదయమున నాకు బుద్ధికలుగజేయుము. నన్ను తండ్రి ఇంటికి రానిమ్ము?" అది నీకు ఒక్క రవ్వంత కూడా ఖర్చుకాదు. ఆయన నీకోసం ఎదురుచూస్తున్నాడు. నీవు ఏదిచేసినప్పటికీ లెక్కకాదు, "మీ పాపములు రక్తంవలె ఎర్రనివైనను, అవి హిమము వలె తెల్లబడతాయి, కెంపువలె ఎర్రని వైనను అవి గొర్రెబొచ్చువలె తెల్లబడతాయి". దైవిక సన్నిధిలో ఉన్న వారందరూ చేతులు ఎత్తగోరు వారందరు.

128. అవసరతలో ఉన్నవారు రోగులుగా ఉన్నవారు, చెప్పండి, "నేను-నేను ఒక గుంటలో పడియున్నాను, సాతాను నన్ను గుంటలో పడవేసినది. వాడు నన్ను కుంటివానిగా, రోగిగా చేసినాడు, ఈ ఉదయమున దేవుని యొక్క విశ్వాసమనే గొలుసు నీ హృదయంలో వేయబడి, ఆ శృంగారమనే దేవాలయం వద్ద ఉన్న మనిషిని పైకి లాగినట్లుగా, నేనును ఈ గుంటనుండి లాగబడవలెనని ఆశించుచున్నాను. మీ చేతులను ఎత్తండి దేవుడు మీతో ప్రతి ఒక్కరిని దీవించునుగాక! ప్రభువా ఈ ఘడియలో తమ చేతులను ఎత్తి పాపక్షమాపణ కొరకు వచ్చినవారిని నీ యొద్దకు తెచ్చుచున్నాను, నీవు దేవుడవైయున్నావు మరియు నీవే దేవుడవు వారు ఎక్కడ కూర్చొనియున్నారో అక్కడే తిన్నగా నీవు వారితో మాట్లాడియున్నావు. అక్కడే వారు తప్పుయై ఉన్నారని నీవు ఒప్పించియున్నావు, వాక్యము దాని స్థలమును కనుగొనినపుడు పరిశుద్ధాత్ముడు మాట్లాడుట ప్రారంభించి ఇలా చెబుతాడు, "నీవు తప్పుయై యున్నావు. తిరిగి తండ్రియైన దేవుని వైపు మళ్ళుకొనుము" ఎక్కడ సమృద్ధి ఉన్నదో ఎక్కడకు వారు ఏమియు తేవల్సిన అవసరం లేదో,ఆ తండ్రి యొక్క గృహమునకు వచ్చుటకు, ఈ భూసంబంధమైన పందులదొడ్డి నుండి వారు పైకి రావాలని చూపుతూ, తమ చేతులను ఎత్తియున్నారు. ఆ కవి చక్కగా చెప్పియున్నట్లుగా తెచ్చుటకు నా చేతిలో ఏమియు లేవు కేవలం నీ సిలువను హత్తుకొనుచున్నాను". తియ్యగా, దీనముగా, ఒప్పించబడినవారు రావచ్చును, వారి జీవితములను అర్పించవచ్చును. నీవు శ్రేష్ఠమైన అంగీని తెచ్చియున్నావు, వారి చేతులకు ధరింపజేయుటకు ఉంగరాన్ని తెచ్చియున్నావు. వారిని వధింపబడియున్న

మన్నాతో పోషిస్తావు. ప్రభువా దాన్ని దయ చేయుము.

130. రోగులుగా మరియు పీడింపబడుచున్నవారు, అవసరతలో ఉన్నవారు, సందేహంలేదు పనులకు డబ్బులేని స్థితిలో సాతానుడు వారిని గుంటలోనికి త్రోశాడు. సందేహం లేదు. బహుశా అనేకమందికి ఆపరేషన్ చేయుట కష్టం. బహుశా అతనికి ఎంతో డబ్బున్నప్పటికీ, వైద్యుడు కనీసం ఆ ఇబ్బందిని తొలగించలేడు అయితే నీవు దేవుడవై యున్నావు. ఇక్కడ హాజరైయున్న పరిశుద్ధాత్మ అభిషేకం క్రింద ఈ ఘడియలోనే నేను ప్రార్ధన చేయుచున్నాను. ప్రతి ఒక్కరినీ స్వస్థపర్చుము. వారి శిరస్సు నుండి పాదముల వరకు ప్రతీ అణువులో వారు స్వస్థపడుదురుగాక.

131. వారికి సంతోషం లేకుండా, వారికి రక్షణలేకుండా వారు దాన్ని ఎంత మాత్రం అనుభవించలేరు. దావీదు పూర్వం చెప్పినట్లుగా, “రక్షణానందాన్ని తిరిగి నాలో పుట్టించుము”. వారు చీకటి నుండి నిరాశ నుండి వారు సంతోషాన్ని ఆనందాన్ని పొందుదురుగాక. ఏలయనగా అలసట చెందిన దేశములో నీవొక బండవైయున్నావు. దెయ్యము ప్రతీవిధమైన వ్యాధితో మిస్సైల్ వలె వారికి గురిపెట్టి కొట్టుచుండగా తుఫాన్ సమయంలో నీవొక ఆశ్రమమై యున్నావు. అది ఈ దినమున అలా జరుగునుగాక. దేవా యేసు నామంలో మేము అడుగుచున్నాము. ఆమెన్.

మృదువుగా, మెల్లగా యేసు పిలుచుచున్నాడు,

నిన్ను నన్ను పిలుచుచున్నాడు,

మనం పాపంచేసియున్నప్పటికీ, ఆయన కనికరమును

క్షమాపణను కలిగియున్నాడు,

నీ కొరకు నీ కొరకు క్షమాపణ

ఇంటికి రండి...

132. ఇప్పుడు మీరు వేదికనొద్దకు వచ్చి మోకరించగోరినట్లైతే, మేము మీతో కలిసి ప్రార్ధిస్తాము, మిమ్ములను అభిషేకిస్తాము, మేము చేయగలిగినదేదైనా మీకు చేస్తాము. మీకు స్వాగతం

...నిరాశ, ఇంటికిరండి.

మృదువుగా, మెల్లగా యేసు పిలుచుచున్నాడు!

ఓ పాపి ఇంటికిరా, యేసు పిలుచుచున్నాడా!

133. మీరు ఆయనను ప్రేమిస్తారా? టెడ్డీ నీవొక రాగమును వాయించగలవా, "నేను ఆయనను ప్రేమించుచున్నాను, నేను ఆయనను ప్రేమించుచున్నాను, ఏలయనగా ఆయన మొదట నన్ను ప్రేమించి యున్నాడు", నీవు దాన్ని పొందగలవా?.

134. ఒక్క క్షణము, ఈ ఆరాధన యొక్క క్రమమును మార్చుచుండగా మనము ఆయన మహిమ కొరకు పాడుదాము. ఇది ఆరాధనయై యున్నది. వర్తమానం ముందుకు వెళ్ళినది. మీరు దాన్ని స్వీకరంచినందుకు సంతోషం. అది మీకు మేలు చేయాలని ప్రార్థించండి. కారణము మాట్లాడుటలో అది నాకు మేలు చేసినది. మీతో మాట్లాడుటకు నాకివ్వబడిన అదే ప్రేరేపణ, మీతో మాట్లాడుతుంది. మీరు అదే ప్రేరేపణతో అది లోనికి పంపబడి యున్నట్లుగా మీరు దాన్ని స్వీకరిస్తారు. మంచిది.

నేను ఆయనను ప్రేమించుచున్నాను,

మనం పాడుచుండగా మీ కన్నులను మూసి, మీచేతులను పైకెత్తండి.

నేను ఆయనను ప్రేమిస్తాను.

ఏలయనగా మొదట ఆయన నన్ను ప్రేమించెను

మరియు నా రక్షణను కల్వరి మ్రాను మీద కొన్నాడు.

135. ఇప్పుడు మన తలలను వంచుదాము, దానిని ఆలాపిద్దాము (సహోదరుడు బ్రెన్‌హామ్ నేను ప్రేమించుచున్నాను అని ఆలాపించుచున్నాడు - సంపా) మీరు ఆయనను ప్రేమిస్తారా! ఆయన మీ హృదయానికి యదార్థంగా లేడా? అక్కడ ఆయన్ను గూర్చి ఒక ప్రత్యేకమైనది లేదా, అక్కడ ఆయన ఎంతో నిజమైనవాడు కాడా, నేను ఆయనను ప్రేమిస్తాను.

ఏలయనగా మొదట ఆయన నన్ను ప్రేమించెను. కల్వారినుండి ఆయన తన జీవమును నా హృదయంలోనికి క్రుమ్మరించి దానికి గాలం వేశాడు.

136. మర్చిపోవద్దు సహోదరుడు కర్మండ్ (డ్రమ్మండ్) ఈ రాత్రి ప్రభురాత్రి భోజనంలో మనతో మాట్లాడతాడు. మీరు ప్రభువును ప్రేమించిన ట్లైతే, మీరు క్రిందికి వచ్చి మాతో ప్రభురాత్రి భోజనమును తీసుకోండి. ప్రభువు చిత్తమైన యెడల నేను మీతో ఇక్కడ ఉంటాను. అది సహోదరుడు టోనీ జెబెల్ యొక్క అల్లుడు, సహోదరుడు ఆఫ్రికా నుండి వచ్చిన ధామ్, అతని కుమారుడు చక్కని కుర్రవాడు, చాలా చక్కని స్థిరమైన క్రైస్తవుడు, చక్కని చిన్న బోధకుడు.

ఏలయనగా మొదట ఆయన నన్ను ప్రేమించెను

మరియు కల్వరి మ్రాను మీద నా రక్షణను కొన్నాడు

137. మనము తలలు వంచియుండగా పియానోలో ఆ పాట అలానే కొనసాగుతుంది.

138. ప్రభువైన యేసు మేము మరొక కూటంలో ప్రవేశించుటకు స్థిరపడుచుండగా, ప్రభువా మా హృదయాలతో మాట్లాడియున్న పరిశుద్ధాత్మను బట్టి నీకు వందనములు. మీరు మాకు దీన్ని చేసినందును బట్టి, ప్రభువా మేము సంతోషిస్తాము. మరియు నీ వాక్యము వ్యర్ధంగా తిరిగిరాక అది ఏ ఉద్దేశ్యం కొరకు పంపబడినదో దానిని నీ వాక్యం నెరవేర్చునుగాక, నిజమైన వస్తువులు, శాశ్వతమైన వస్తువులు దేవుని నుండి వచ్చునని యెరిగియుండు నట్లు అది మా హృదయాల్లో నిలిచియుండనిమ్ము. అలాగైతే నశించేవాటి కొరకు మా జీవితంలో జీవమరణ పోరాటాల కొరకు వాటి కొరకు మేము పెనుగులాడుచున్నాము, అయితే వెల లేని వాటి కొరకు, నశించని వాటి కొరకు ప్రభువా మేము పోరాడుదము గాక. వెల ఉచితంగా చెల్లించబడినది. మరియు ఒక ఆహ్వానము బలవంతం చేయుచున్నది, “ఇచ్ఛయించు వానిని రానిమ్ము”.

139. ప్రభువా ఆరాధనలో ముందుభాగాన్ని దీవించండి, దాన్ని దయ చేయుము. ఈ రాత్రి మమ్ములను కలుసుకొనుము. బాప్తీస్మపు పరిచర్యను దీవించుము. అక్కడ ఒక గొప్ప కుమ్మరింపు ఉండునుగాక. నీ ప్రియ కుమారుడైన ప్రభువైన యేసునామంలోనికి బాప్తీస్మం పొందు ఈ ప్రజలు పరిశుద్ధాత్మతో నింపబడుదురుగాక. మరియు చేతులు ఎత్తిన ఈ ప్రజలు ఈ ఉదయమున వారి పాపముల విషయమై మీరు మారుమనస్సు పొంది వారు వచ్చి బాప్తీస్మపు వస్త్రములతో ముందుకు వచ్చి, కొలనులోనికి ముందుకు వెళ్ళి వారి పాపములు క్షమించబడియున్నవని లోకమునకు ఋజువు చేయుదురుగాక. ఎవరైతే బాప్తీస్మం పొందుతారో వారి గ్రంధంలోనుండి తుడిచివేయబడ్డాయి. ప్రభువా దాన్ని దయచేయండి.

140. ఈ రాత్రి నీ సింహాసనం నుండి తాజాగా వర్తమానం తెచ్చు చుండగా సహోదరుడు కర్మండ్ (డ్రమ్మండ్)ను దీవించుము. నీ పరిశుద్ధాత్మ తో ఆయనను అభిషేకించుము. మేము ప్రభు రాత్రిభోజనమును తీసుకొను చుండగా మాతో ఉండుము. మా హృదయములు శుద్ధంగా శుద్ధిచేయబడి, ఏవిధమైన అపవిత్రత మాలో లేకుండునుగాక ప్రభువైన యేసు రక్తము మా పాపమంతటి నుండి మమ్మును కడుగునుగాక. ప్రభువా దాన్ని దయ చేయుము. రోగమును మా మధ్య నుండి తొలగించి మాకు సంతోషాన్ని, సమాధానాన్ని ఇమ్ము. యేసుక్రీస్తు ద్వారా మేము దాన్ని అడుగుచున్నాము. ఆమేన్.

నేను ప్రేమిస్తాను...

141. మీరు ఆయనను ప్రేమిస్తారా? మీ చేతులను ఆయనకు ఎత్తండి.

నేను ఆయనను ప్రేమిస్తాను

ఏల....

ఇప్పుడు ముందుకు వెళ్ళి మీ ప్రక్కన ఉన్న వారితో కరచాలనం చేయండి. "మొదట...ఈరోజు నేను చనిపోయినట్లైతే నేను ఆయనను ప్రేమిస్తాను. "మరియు కొన్న... అది మంచిది మీ చుట్టూ తిరిగి కరచాలనం చేయండి.

....రక్షణ

కల్వరి మీద.

మంచిది నెవిల్ సోదరుడా, ఆయన మాటతో. మంచిది.

# Without Money Or Without Price
# రూకలు లేకుండా లేక వెల లేకుండా
## Vol. 16 No .48

"రూకలు లేకుండా లేక వెల లేకుండా" అను ఈ వర్తనమానమును సహోదరుడు విలియం మారియన్ బ్రెన్‌హాంగారు, అమెరికా దేశములోని ఇండియా రాష్ట్రము నందుగల జఫర్‌సన్‌విల్‌లోని బ్రెన్‌హాం టబర్నికల్ నందు ఆగష్టు 2, 1955 వ సంవత్సరములో ఆదివారము ఉదయమున ప్రసంగించి యుండిరి. టేపు నెంబరు 50-0802, వ్యవధి ఒక గంట పదిహేను నిమిషములు. మేగ్నటిక్ టేప్ రికార్డింగ్ నుండి నోట చెప్పిన వర్తమానమును ముద్రించబడిన పుటపైకి సక్రమముగా బదిలీచేయుటకు ప్రతి యొక్క ప్రయత్నము చేయబడినది. మరియు సవిస్తారముగా నున్న దీనిని ముద్రించి **Voice of God Recordings** వారిచే ఉచితముగా పంచిపెట్టబడుచున్నది.

విశ్వాసులు యొక్క స్వేచ్ఛార్పణల ద్వారా ఈ పుస్తకము లభ్యము కాగలిగినది.

ప్రచురణ 2010

**Voice of God Recordings**

**P.o. Box 950, Jefferson ville, Indiana 47131, U.S.A.**

## Copyright notice

All rights reserved. This book may be printed on a home printer for personal use or to be given out, free of charge, as a tool to spread the Gospel of Jesus Christ. This book cannot be sold, reproduced on a large scale, posted on a website, stored in a retrieval system, translated into other languages, or used for soliciting funds without the express written permission of Voice Of God Recordings®.


For more information or for other available material, please contact:


Voice Of God Recordings
P.O. Box 950, Jeffersonville, Indiana 47131 U.S.A.
www.branham.org